www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
26 జూలై 2023
సంపుటి:1 సంచిక:276

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

# చర్చకు మేం సిద్ధం



- మణిపూర్ ఘటనపై మాట్లాడేందుకు రెడీ
- ప్రతిపక్షాలకు ప్రాబ్లం ఏమిటి?
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ప్రధాని స్పందించాలని విపక్షాల డిమాండ్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

మణిపూర్ ఘటనలపై పార్లమెంటు ఉభయ సభలు అట్టుడుకుతున్నాయి. మణిపూర్ ఘటనపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అయితే ప్రతి

..మిగతా |2| లో

# గ్యాప్ ఇవ్వడం లేదు

## మళ్లీ హైదరాబాద్ లో జోరువాన

రెండు గంటలు కుండపోత

రోడ్లన్నీ జలమయం.. జిల్లాల్లోనూ అదే పరిస్థితి


రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

**విశాలభారతి, హైదరాబాద్:**

వాన అస్సలు గ్యాప్ ఇవ్వడం లేదు. శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా దంచికొట్టిన వాన.. ఆదివారం కాస్త తెరపి వచ్చింది. మళ్లీ సోమవారం మధ్యాహ్నం నుంచి వాన జోరు మొదలైంది. హైదరాబాద్ నగరంలో సోమవారం సాయంత్రం వాన దంచి కొట్టింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొనడంతో వాతావరణశాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు పడుతున్నట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. మరో 3 రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాలు, వరద నీటి పరిస్థితుల కారణంగా అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ అధికారులతో పాటు డీఆర్ఎఫ్ సిబ్బంది జంట నగర వాసులను హెచ్చరించారు. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, యూసఫ్ గూడ, బోరబండ, ఎర్రగడ్డ, అమీర్‌పేట్, ఎస్సార్ నగర్, సనత్ నగర్ ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రాయదుర్గం, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, అత్తాపూర్, రాజేంద్రనగర్, మెహిదిపట్నం, బషీర్ బాగ్, నారాయణగూడ, హిమాయత్ నగర్ ఏరియాల్లోనూ వర్షం దంచి కొట్టింది. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. సెక్రటేరియట్ ముందు రోడ్డు జలమయమై చెరువులా కనిపిస్తోంది. సుల్తాన్ బజార్, అబిడ్స్, కోఠి, బేగంబజార్, నాంపల్లి, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్ సహా పలు ప్రాంతాల్లో వర్షాలతో నగర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆఫీసు పని పూర్తి చేసుకుని ఇంటికి బయలుదేరిన ఉద్యోగులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. వర్షం కారణంగా క్యాబ్

..మిగతా |2| లో





# కాళేశ్వరం అప్పు ఎప్పుడో తీరిపోయింది..

## 24 గంటలు కరెంటు ఇచ్చేందుకు ఎంతో కష్టపడ్డాం

చిత్తశుద్ధితోనే ఇది సాధ్యమైంది.. ఉమ్మడి పాలనలో రైతులు గోసపడ్డరు

ఇప్పుడు అన్నదాతల దగ్గర పైసలు ఉన్నయి.. రైతు బాగుంటే మార్కెట్ బాగుంటది..


**విశాలభారతి, హైదరాబాద్:**

కాళేశ్వరం అప్పు ఎప్పుడో తీరిపోయిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అనేది ఓ పార్టీ కాదని.. టాస్క్ కోసం పుట్టిందని చెప్పారు. గత ముఖ్యమంత్రులు ఎందుకు ఉచిత కరెంట్ ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ రావడం వల్ల ఒకరి భూమిని అతని అనుమతి లేకుండా ఎవరూ మార్చడానికి వీలు లేకుండా వ్యవస్థను మార్చగలిగామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దాని వల్లే రైతు బంధు కూడా ఎవరికి లంచాలు ఇవ్వకుండానే ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు. ధరణి తీసేస్తే రైతు బంధు డబ్బులు ఎలా వస్తాయని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. తన అనుచరులతో సమావేశం నిర్వహించి, అనిల్ కుమార్‌రెడ్డి నేరుగా ప్రగతి భవన్‌కు వెళ్లిపోయి అక్కడ సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. అనిల్ కుమార్ రెడ్డి చేరిక సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తనకంటే ముందు గతంలో ఎందరో ముఖ్యమంత్రులుగా పని చేశారని ఎవరూ లక్ష్యాలను చేరుకోలేకపోయారని అన్నారు. తాను మాత్రం ఒక టాస్క్ లాగా పని చేస్తున్నామని అన్నారు. అవమానాలు, అవహేళనలు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేసుకున్నారు.

ఎక్కడ చూసినా

## ధాన్యం రాశులే?

తెలంగాణలో రైతుల పరిస్థితి గతంలో కంటే మెరుగుపడిందని, రోడ్ల పక్కన ఎక్కడ చూసినా ధాన్యం రాశులే కనిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాకముందు విద్యుత్ లేక పొలాలు ఎండిపోయేవని.. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. 3 గంటల విద్యుత్ అంటే కాంగ్రెస్‌ను రైతులు తిట్టుకుంటున్నారని అన్నారు. 24 గంటలు ఇస్తే ఎవరికి అవసరమైనప్పుడు వారు వాడుకుంటారని కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే దాని అప్పు ఎప్పుడో తీరిపోయిందని తెలిపారు. రాష్ట్రంలోని రైస్ మిల్స్ అన్నీ ధాన్యంతో నిండిపోయాయని సీఎం కేసీఆర్ తెలిపారు. రైతు బాగుంటేనే పది మందికి అన్నం పెడతాడని చెప్పారు. బస్వాపూర్ ప్రాజెక్టుతో భువనగిరి, ఆలేరులో కరవే రాదని అన్నారు. తలసరి ఆదాయంలో ఇండియాలోనే తెలంగాణ నంబర్ వన్ గా ఉన్నదని అన్నారు.



# పవన్ కల్యాణ్‌పై క్రిమినల్ డిఫమేషన్ పిటిషన్

**ఆంధ్రప్రదేశ్ -విశాలభారతి:**

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై క్రిమినల్ డిఫమేషన్ పిటిషన్ దాఖలైంది. విజయవాడ సిటీ సివిల్ కోర్టులో ఓ మహిళా వాలంటీర్ పిటిషన్ దాఖలు చేశారు. ఏలూరులో నిర్వహించిన వారాహి యాత్ర సభలో వాలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు మానసికంగా ఇబ్బందికి గురి చేశాయని పిటిషన్‌లో వివరించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పవన్ కల్యాణ్ వాలంటీర్లపై ఆరోపణలు చేశారని పిటిషనర్ పేర్కొన్నారు.

# వృద్ధదంపతులిద్దరికీ పింఛన్

## పవర్ లోకి వచ్చేది మేమే..

బీఆర్ఎస్ పై పోరాటం ఆగదు.. మద్యం ఆదాయం ఏం చేస్తున్నారు

బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

**విశాలభారతి, హన్మకొండ:**

బీజేపీ అధికారంలోకి రాగానే ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులిద్దరికీ పింఛన్ ఇస్తామని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కేసీఆర్ డబ్బులు ఉన్నోళ్లకు.. ఎక్కువ ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతు బంధు ఇస్తున్నారని.. తాము పవర్ లోకి రాగానే వాటిని కట్ చేస్తామని చెప్పారు. తాము కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలో నుంచి తొలగించే వరకూ విశ్రమించబోమని ఈటల రాజేందర్

..మిగతా |2| లో





బీఆర్ఎస్ నేత 'నీలం మధు' అధ్వర్యంలో..

## ఘనంగా మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు

- తుల్జా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు
- గిఫ్ట్-ఏ-స్మైల్ కింద దివ్యాంగులకు కుట్టు మిషిన్లు
- దివ్యాంగులకు పెన్షన్ పెంపుతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- వృద్ధాశ్రమంలో అన్నదానం, దుస్తుల పంపిణీ
- కేకులు కట్ చేసి కేటీఆర్ పుట్టినరోజు సంబరాలు
- భారీగా తరలివచ్చిన 'ఎన్ఎంఆర్' అభిమానులు, కార్యకర్తలు

2



ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను

## అమలు చేయని ముఖ్యమంత్రి కేసీఆర్

- తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్..
- కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన మెదక్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు...

2

# భార్యను, మేనల్లుడిని చంపేసిన పోలీస్ ఆఫీసర్.. ఆ పై సూసైడ్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఓ పోలీసు అధికారి తన భార్యను, మేనల్లుడిని తుపాకీతో కాల్చి చంపి.. తానూ ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన ఘటన సంచలనం కలిగించింది. ఈ దారుణ ఘటనకు పాల్పడిన పోలీస్ అధికారి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్. మహారాష్ట్రలోని పూణేలో ఈ ఘటన చోటు చేసుకున్నది. అమరావతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ భరత్ గైక్వాడ్ (57) బానర్ ప్రాంతంలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఆదివారం రాత్రి విధులు ముగించు



కుని ఇంటికి చేరుకున్నాడు. తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో భరత్ గైక్వాడ్ తన తుపాకీతో మొదట తన భార్య మోని గైక్వాడ్ (44) తలపై కాల్చి హతమార్చాడు. తుపాకీ శబ్దం వినిపించడంతో పక్క గదిలో ఉన్న కుమారుడు, మేనల్లుడు పరుగున అక్కడికి చేరుకున్నారు. తలుపు తెరిచిన మేనల్లుడు దీపక్ (35)పై కూడా భరత్ కాల్పులు జరిపాడు. ఛాతీపై బుల్లెట్ తగలడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం అదే తుపాకీతో తనను తాను కాల్చుకుని భరత్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# చర్చకు మేం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

పక్షాలకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. మరోవైపు ప్రతిపక్షాలు మాత్రం మణిపూర్ ఘటనపై ప్రధాని మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. మణిపూర్ ఘటనపై ప్రతిపక్షాల ఆందోళనలతో ఎలాంటి చర్చ జరగకుండానే పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడ్డాయి. సభ ప్రారంభం కాగానే మణిపూర్ అమానవీయ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన చేయాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. అన్ని అంశాలు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో ప్రకటించినా ప్రతిపక్ష నేతలు శాంతించలేదు. ప్రధాని ప్రకటన చేయాల్సిందే అని నినాదాలు చేశారు. ఈ నిరసనలతో ఉభయ సభలు మంగళవారానికి వాయిదాపడ్డాయి. మణిపూర్ అంశంపై చర్చించడానికి విపక్ష పార్టీలు ఎందుకు ముందుకు రావడం లేదో తనకు అర్థం కావడం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోమవారం లోక్‌సభలో మాట్లాడుతూ విపక్షాల వైఖరిని ప్రశ్నించారు. మణిపూర్‌లో చోటుచేసుకుంటున్న ఘర్షణలు, వాటిలో భాగంగా వెలుగులోకి వచ్చిన వీడియో రాజకీయంగా దుమారం రేపుతోంది. దాంతో వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సోమవారం కూడా ఉభయ సభలు పలుమార్లు వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో మధ్యాహ్నం కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభ లో మాట్లాడారు. మణిపూర్ అంశంపై చర్చ జరిగేలా చూడాలని విపక్ష పార్టీలను కోరారు. ఈ సభలో మణిపూర్ అంశం పై చర్చకు నేను సిద్ధమే. దీనిపై చర్చ జరిగేలా చూడాలని నేను విపక్ష పార్టీలను కోరుతున్నాను. ఈ సున్నితమైన అంశంపై దేశం నిజం తెలుసుకోవడం ముఖ్యం'అని అమిత్ షా సభ్యులను అభ్యర్థించారు. అలాగే ఈ అంశంపై చర్చకు విపక్షాలు ఎందుకు సుముఖంగా లేవో అర్థం కావడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన కోరిన తర్వాత కూడా కూడా ఎంపీలు తమ నిరసన కొనసాగించారు. దిగువ సభ కార్యకలాపాలు మంగళవారం వరకు వాయిదా పడ్డాయి.

# గ్యాప్ ఇవ్వడం లేదు

మొదటిపేజీ తరువాయి

సర్వీసులు అధిక మొత్తాన్ని చూపిస్తుండటంతో సామాన్యుడి జేబుకు చిల్లు పడనుంది. కొన్ని ఏరియాలలో అధిక మొత్తం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా క్యాబ్ సర్వీసులు అందుబాటులో లేవు. బుకింగ్ అయ్యాక డ్రైవర్లు రాని పరిస్థితి కనిపిస్తోంది. ఎటు చూసినా బస్సులు జనాలతో కిక్కిరిసిపోయాయి. మెట్రోలో ఇంటికి వెళ్దామని వెళ్తే అక్కడ సైతం భారీగా జనాలు ఉండటంతో అవి సైతం కిక్కిరిసిపోయి నగరవాసులు ఇబ్బంది పడుతున్నారు. నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, భూపాలపల్లి, ఖమ్మం, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్ జిల్లాలో రెండు నుంచి నాలుగు రోజులపాటు పలు చోట్ల వర్షాలు పడతాయని చెప్పింది. సోమవారం నుంచి మంగళవారం వరకు ఖమ్మం, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, భువనగిరి, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అంచనా వేశారు.



# వృద్ధదంపతులిద్దరికీ పింఛన్

మొదటిపేజీ తరువాయి

చెప్పారు. ప్రభుత్వాన్ని గద్దె దించేవరకూ బీజేపీ దశల వారీగా ఆందోళన చేస్తుందని అన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు అయిందని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణలో వివిధ సంక్షేమ పథకాల పేరుతో ఖర్చుచేస్తున్న డబ్బులు కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే ఉంటోందని, మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాదికి రూ.45 వేల కోట్లు ఉంటోందని అన్నారు. మద్యం తాగుతున్న పేదలు ద్వారా వచ్చే డబ్బులను కూడా వారి కోసం ఖర్చు చేయడం లేదని విమర్శించారు. దీనిపై దమ్ముంటే ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చకు రావాలని పిలుపునిచ్చారు. యువతను నిర్వీర్యం చేస్తున్న పాపం ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని అన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత బీజేపీలో జోష్ తగ్గిందని వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. దీనిపై బీఆర్ఎస్ అనుకూల మీడియాలో ఓ వర్గం మీడియా కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఇళ్లు లేని పేదలు ఎన్నో అవస్థలు పడుతున్నారని కేసీఆర్ ఇచ్చిన డబుల్ బెడ్ రూం హామీని లబ్ధిదారులు అందరికి అందేలా పని చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

దళిత బంధు, బీసీలకు లక్ష రూపాయల సహాయం అనేది ఓట్ల కోసమేనని విమర్శించారు. కేసీఆర్‌కు అధికారంపై ఉన్న ప్రేమ, ప్రజల మీద లేదని అన్నారు. పుట్టిన పిల్లలపై రూ.1.25 లక్షల అప్పు చేశారని అన్నారు. వచ్చే నెల 6న అన్ని వర్గాల సమస్యలను పుస్తకం రూపంలో విడుదల చేస్తానని చెప్పారు.



# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- కట్టెలా శివకుమార్

**నల్లగొండవిశాలభారతి:** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 5500 కోట్లు విడుదల చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ కి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం వలన పూర్తిగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం వల్ల వారు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ఆలోచన ఉంటే పెండింగ్లో ఉన్న 5500 కోట్ల బకాయిలు విడుదల చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో గోలి సైదులు, పట్టణ అధ్యక్షులు అలంపల్లి కొండల్, శివతేజ, ఎరిగి బిక్షం, కుడుతాల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత 'నీలం మధు' అధ్వర్యంలో..

# ఘనంగా మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు



- తుల్జా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు
- గిఫ్ట్-ఏ-స్మైల్ కింద దివ్యాంగులకు కుట్టు మిషిన్లు
- దివ్యాంగులకు పెన్షన్ పెంపుతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- వృద్ధాశ్రమంలో అన్నదానం, దుస్తుల పంపిణీ
- కేకులు కట్ చేసి కేటీఆర్ పుట్టినరోజు సంబరాలు
- భారీగా తరలివచ్చిన 'ఎన్ఎంఆర్' అభిమానులు, కార్యకర్తలు






**పటాన్ చెరు-విశాలభారతి**


బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను చిట్కుల్ సర్పంచ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం కేటీఆర్ జన్మదిన సందర్భంగా నీలం మధు ముదిరాజ్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. మంత్రి కేటిఆర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ చిట్కుల్ గ్రామంలోని తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు నాటారు. అనంతరం ఇస్నాపూర్ చౌరస్తాలో ఎన్ఎంఆర్ యువసేన అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. తరువాత ఇస్నాపూర్ గ్రామంలో దివ్యాంగుల జీవనోపాధి కేంద్రాన్ని ప్రారంభించి, ఇద్దరు దివ్యాంగులకు జీవనోపాధి కోసం రెండు కుట్టు మిషన్లను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ పథకం కింద వికలాంగులకు 4,016 రూపాయిలు చేసిన సందర్భంగా దివ్యాంగులతో కలిసి సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇంద్రేశం గ్రామ శివారులోని మదర్ థెరిసా వృద్ధాశ్రమంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించి, హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. మొత్తానికి మంత్రి కేటీఆర్ బర్త్ డే వేడుకలు హ్యాపీగా జరుపుకున్నారు.

# పోలవరం ప్రాజెక్టు వలన భద్రాచలం బూర్గంపాడు గోదావరి ముప్పుకు గురవుతున్నాయి

- పునరావాస కేంద్రాలను సందర్శించిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకత్వం.
- అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలి
- వరద , ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షులు కెవి రమణ.



**భద్రాచలం, విశాల భారతి:** జూలై 24 20 23. సోమవారం. ఎడతెరిపిలేని వానల వలన ఎగువ నుంచి వస్తున్న వరద పోలవరం ప్రాజెక్టు వలన భద్రాచలం బూర్గంపాడు వివిధ మండలాల్లోనీ గ్రామాలు మొత్తం ముంపు గురవుతా ఉన్నాయని. బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కెవి రమణ గాడిద దామోదర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ఎత్తు తగ్గించాలని. డిమాండ్ చేశారు. భద్రాచలంలోని రాములు వారి గుడి ఏరియా . అయ్యప్ప కాలనీ. సుభాష్ నగర్ కాలనీ. ఏం సి కాలనీ ప్రజలు ప్రతి ఏటా ఈ గోదావరి వరదల వలన పిల్లా జల్లను వెంటబెట్టుకొని కట్టుబట్టలతో రావాల్సి వస్తుందని రూపాయి రూపాయి పోగేసి సంపాదించిన సామాన్లు మొత్తం పాడైపోతున్నాయని మాకు శాశ్వత పరిష్కారం చేయాలని వరద బాధితులు వాళ్ళ గోడును బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా బృందానికి వ్యక్తపరిచారు పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి సరైన సదుపాయాలు కల్పించట్లేదని ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేయాలని కుటుంబానికి 10000 చొప్పున ప్రభుత్వం ప్రకటించి ఇవ్వాలని. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి తక్షణ సదుపాయాలను అందించాలని గోదావరి ముంపు ప్రాంతాల ను ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ముంపు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పునరావాస కేంద్రాల్లో గోదావరి ముంపు ప్రాంత ప్రజలను సందర్శించిన బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఈసీ మెంబర్ కనుకు సాగర్. జిల్లా కార్యదర్శి శేషవతారం డివిజన్ నాయకులు కొప్పుల రాంబాబు. గాడిద ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# కేటీఆర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్ - విశాలభారతి :**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ 47వ పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం రాష్ట్ర గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ ప్రత్యేక పూజలు చేశారు. కేటీఆర్, వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద మంత్రి అర్చన, అభిషేకాలు చేసారు. మంత్రి కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వారు ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ ప్రతి ఏడాది ఎంతో మందికి చేయూతను అందిస్తున్నారని తెలిపారు.దీన్ని స్ఫూర్తిగా తీసుకొని బీఆర్ఎస్ నేతలు కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ ఏడది గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగా స్టేట్ హోంలోని అనాథ పిల్లలకు తన వంతు సాయం చేయాలని నిర్ణయించుకుని, 47వ పుట్టిన రోజు సందర్భంగా.. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 10, 12వ తరగతుల్లో ప్రతిభావంతులైన 47 మంది పిల్లలకు, ప్రొఫెషనల్ కోర్సుల నుంచి మరో 47 మంది పిల్లలకు వ్యక్తిగతంగా అండగా నిలిచారు.




## మణిపూర్ హింసాత్మక సంఘటనలను

# వెంటనే అరికట్టాలి.

- మణిపూర్ ఘటనను నిరసిస్తూ నిరసనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం
- అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి సక్రు.

**మహబూబాబాద్,విశాలభారతి:** మణిపూర్ లో మూడు నెలల నుంచి జరుగుతున్న హింసకాండ పరిష్కరించవలసిన కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తూ మణిపూర్ ఆదివాసి ప్రజలపై హింసాత్మక చర్యలు హత్యలు, హత్యాచారాలు చేస్తున్నారని వాటిని వెంటనే అరికట్టాలని అఖిలభారత రైతు సంఘం ఏ.ఐ.కే.ఎం.ఎస్ పి.వై.ఎల్. పి.డి.ఎస్.యు. గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో గార్ల చాపల మార్కెట్ యందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జి సక్రు, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్ లు ప్రసంగిస్తూ మణిపూర్ లో జరుగుతున్న హింసకాండపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని జాతీయ అంతర కులాంతర మతంత్ర దాడులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆదివాసి మహిళలపై వస్త్రాలను తొలగించి నగ్నంగా ఊరేగించడం ఏమైనా చర్యాని ఆయన అన్నారు. అడ్డొచ్చిన వారిని హత్యలు చేశారని మణిపూర్ లో ఆదివాసులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పాలని హత్యలు హత్యాచారాలను అరికట్టి మహిళలను హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు సూత్రపు .మనోహర్ ఉపాధ్యక్షులు ఎం. మానియా పి.డి.ఎస్.యు వినయ్, భరత్, పి.వై.ఎల్ మండల కార్యదర్శి మంగీలాల్, తేజ ,బాబు, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని ముఖ్యమంత్రి కేసీఆర్

**హైదరాబాద్ విశాల భారతి:**

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తీర్చలేని ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విమర్శించారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది ఏంటో చేసేది ఏంటో అర్థం కావట్లేదన్నారు. సోమవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మెదక్ పార్లమెంటు పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లందుల రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుట్టి రాజు ఆధ్వర్యంలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పింది చేయడు..చేసింది చెప్పడని.. ప్రజలను ఆశ పెట్టి మభ్యపెట్టడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక అవస్థలు పడుతుంటే నేటికీ వారికీ సరైన ఉద్యోగాల కల్పన జరగలేదన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెల రూ.3016 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఐదేళ్లు సమీపిస్తున్నా దాని గురించి కేసీఆర్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. నేడు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు నెల జీతాలు ఎప్పుడు ఇస్తున్నారో?.. ఎలా ఇస్తున్నారో?.. చూస్తేనే కేసీఆర్ సర్కారు పనితీరు ఏ విధంగా అర్థం చెసుకోవచ్చని జ్ఞానేశ్వర్ ఎద్దేవా చేశారు. గుండెకాయ లాంటి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేనంతా ఆర్థిక లోటులో కూరుకుపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు కింద రూ.10 లక్షలు, 5 ఎకరాలకు పైబడి రైతు బంధు ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు, బిసి, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం తదితర హామీల అమలుకు సరిపడా నిధులను ఎక్కడ నుండి తెచ్చి ప్రజలకు ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందించిందన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చి ఎంతోమంది నాయకులను తయారు చేసిన పార్టీ కూడా టిడిపినే అని స్పష్టం చేశారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల హయాంలో తెలుగుదేశం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలుసుకొని యువత పార్టీకి అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. యువత చెడును విడిచి మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని, తెలుగుదేశం పార్టీలో యువతకు పెద్ద పీట వేస్తామన్నారు. అన్నిస్థాయిల పార్టీ కమిటీలు వేసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ఎన్నికల్లో గెలుపు కోసం సర్వం సన్నద్ధంగా ఉండాలని పార్టీ నాయకులకు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఏ.కే గంగాధర్ రావు, జక్కిలి ఐలయ్య యాదవ్, కార్యనిర్వహక కార్యదర్శి బిక్షపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై నుండి సీఐగా ప్రమోషన్ పొందిన

## ఏడుకొండలుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.

**నారాయణఖేడ్,విశాలభారతి:**నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించిన ఎమ్మెల్యే వారితో పాటుగా SI లక్ష్మణ్ మరియు ఖేడ్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ ఉన్నారు.

# మణిపూర్ లో హింసను అరికట్టాలి

- భారత్ బచావో జిల్లా ఛైర్మన్ ఉదయ
- మణిపూర్ ఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి
- డిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యం.సోమయ్య




**నల్గొండవిశాలభారతి:**మాణిపూర్ లో గత మూడు నెలలుగా తీవ్రమైన హింసకాండ జరుగుతున్న అనేకమంది మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ మతోన్మాద మొక్కలు అత్యాచారాలు చేసి చంపుతున్న గృహ దహనాలు జరుగుతున్న అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా ఎన్నికల ప్రయోజనాల కోసం హింసను పరోక్షంగా ప్రోత్సహిస్తుందని భారత్ బచావో జిల్లా చైర్మన్ ఉదయ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పౌర ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం పెద్ద గడియారం సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ మణిపూర్ లో హింస బిజెపి మతోన్మాద రాజకీయ ప్రయోజనాల కోసం కుట్రపూరితంగా ప్రేరేపించబడుతుందని మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం హింసను అరికట్టడంలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రజల జీవించే హక్కును కాపాడడంలో పూర్తిగా విఫలం అయింది. భారత్ బచావో రాష్ట్ర నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ మణిపూర్లో హింసకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు బొల్లూరి కిరణ్, జలసాధన సమైక్య నాయకులు అంజిరెడ్డి, డిటిఎఫ్ నాయకులు యాదగిరిరెడ్డి వెంకులు, ఆర్.విజయ్ కుమార్, మానవ హక్కుల వేదిక నాయకులు గురవయ్య, హరేందర్ సులోచన అలెగ్జాండర్ చాంద్ పాషా మజీద్ కిరణ్ మంద రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా రంగ సమస్యలు పరిష్కారించాలి

- ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్.

**మహబూబాబాద్ విశాలభారతి:**జిల్లాలో నెల కొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్,ఎఫ్,ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్,ఎఫ్,ఐ జిల్లా కమిటీ ఆద్వర్యంలో జీపు జాతను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూర్ డివిజన్ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పేరుకు పోతున్నా అధికారులు నిమ్మకునిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో దాదాపు 3800 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పట్ల మధు మాట్లాడుతూ మన ఊరు మన బడి పథకం కాంట్రాక్టర్ల పాలు ఐంది అన్నారు. మెదటి విడుతలో పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదు,పూర్తి ఐన పనులు కూడా నాసిరకంగా చేసి,చేతులు దులుపు కున్నారు అని అన్నారు. జిల్లా లో చాలా గురుకులాలు నిర్మించిన, వాటికి సొంత భవనాలు కేవు అన్నారు.ఖళిగా ఉన్న టీచర్, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం జిల్లా లో విద్యా రంగ సమస్యలు లేకుండా చేయడమే అన్నారు. విద్యార్థులు అందరూ అపూర్వ స్వాగతలు పలికి, మా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీరబాబు, సహాయ కార్యదర్శి జ్యోతి జిల్లా నాయకులు రజిత అమీర్, జశ్వంత్, అనిల్, అఖిల్, ప్రవీణ్, యాకన్న, మహేష్, వినయ్ పాల్గొన్నారు.



# కాలువలో పల్టీ కొట్టిన స్కూల్ బస్సు

- తప్పిన పెను ప్రమాదం.

**మహబూబాబాద్ విశాలభారతి:**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రం లోని శ్రీ వివేకానంద పాఠశాల(శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ) వ్యాన్ బోల్తా పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో ఉన్న పాఠశాల ముగింపు అనంతరం విద్యార్థులను ఇంటికి చేర్చుతున్న క్రమంలో కేసముద్రం టౌన్ లోని బైపాస్ రోడ్డు లో ఉన్న కాలువ లో బోల్తా పడింది.సుమారు 20 మంది విద్యార్థులు వ్యాన్ లో ఉండగా, ఎవ్వరికి కూడా ప్రాణ ముప్పు లేదు . పలువురి విద్యార్థుల కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. కేసముద్రం పోలీసులు సైతం సకాలంలో స్పందించారు.



నూతన ఎఐసిసి కార్యదర్శిగా నియమితులు అయిన మన్సూర్ అలీ ఖాన్ కి సోమవారం గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి పిసిసి ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో పాటు ఫహీమ్ ఖురేషి, డిసిసి అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సైన్స్ ప్రయోగశాల బహుకరణ

**మహబూబాబాద్- విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతి మడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శ్రీమతి & శ్రీ బండి రుక్మిణి సుదర్శన్ రెడ్డి దంపతులు ఒక లక్ష రూపాయలతో సైన్స్ ప్రయోగశాల, లైబ్రరీ పుస్తకాలు ,ప్రింటర్ ,రెండు బీరువాలు విరాళంగా కురవి మండల జడ్పిటిసి బండి వెంకటరెడ్డి సమక్షంలో అందజేశారు. ఇట్టి ప్రయోగశాలను నేడు వారి మనవరాలు కుమారి బండి తారారెడ్డి (D/O బండి కవిత వంశీధర్ రెడ్డి USA) గారిచే ప్రారంభించడం జరిగినది. జెడ్పీటీసీ మాట్లాడుతూ బండి ట్రస్ట్ గతంలో పాఠశాలలో వేదిక, రెండున్నర ఎకరాలు ఆటస్థలం మరియు ప్రతి సంవత్సరం పిల్లల ఆటల పోటీలకు పదివేల రూపాయలు ఇస్తూ నేడు ఒక లక్ష రూపాయలతో ప్రయోగశాలను బహుకరించడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకొని మంచిర్యాంకును సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు మంచిర్యాంకులు సాధిస్తే దాతలు ముందుకు వచ్చి మరిన్ని సదుపాయాలు సమకూరుస్తామని అన్నారు. పాఠశాలకు 4 లక్షలతో కిచెన్ షెడ్, ఐదు లక్షలతో బాల బాలికలకు మూత్రశాలలు, ఐదు లక్షలతో గ్రౌండ్ కు ప్రహరీ గోడ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ వార్డు సభ్యులు రాజు, బండి ట్రస్ట్ ఫౌండర్ సీతారాం రెడ్డి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, లక్ష్మయ్యలు గ్రామ పెద్దలు సోమ నరసింహ రెడ్డి, అనిల్ రెడ్డి, అజయ్ రెడ్డి, వెంకటేశ్వర్లు యూత్ సభ్యులు లక్ష్మణ్, నాగేష్, విజయ్, వెంకటేష్, నరేష్, రమేష్, లోకేష్, మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి మంత్రి కేటీఆర్

**పెన్ పహాడ్ -విశాలభారతి:**

తెలంగాణ ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి,తెలంగాణ బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పీటీసీ మామిడి అనిత, అంజయ్య కేక్ కట్ చేసినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తన చాతుర్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి ప్రగతి పథంలో నడిపిస్తున్న యువ నాయకులు తండ్రికి తగ్గ తనయుడు పేదల పెన్నిధి అహర్నిశలు పేద ప్రజల కోసం చేస్తున్న ఐటీ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో జరుపుకోవడం ఎంతో సంతోషకరమని ఈనాటి యువతరానికి ఐకాన్ కేటీఆర్ అని ఐటి రంగంలో వేలాది యువతకు ఉపాధి కల్పించి బాసటగా నిలిచిన నేత కేటీఆర్ భావితరాల భవిష్యత్తుకు మార్గం చూపిన నాయకుడుగా కేటీఆర్ ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొండా జానకి రాములు, షేక్ రఫీ, గోవిందరావు, రమేష్, రాధాకృష్ణ, నాగార్జున, అంజయ్య, వెంకన్న,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్, వెంకన్న,ఒగ్గు గోపి, మామిడి పరంధాములు,ఉపేందర్,శ్రీను, కిరణ్, రవి యాదవ్,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు




# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షణకై రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్, జీప్ యాత్రలు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అర్.ఎల్. మూర్తి

**భువనగిరి విశాలభారతి:**ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షణకై రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్, జీప్ యాత్రలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అర్.ఎల్.మూర్తి తెలిపారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవన్ లోని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్ర అనిల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అర్.ఎల్.మూర్తి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నెల రోజుల పై గా గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ విద్యా సంస్థలు కు పూర్తి స్థాయిలో యూనిఫామ్, పాఠ్య పుస్తకాల అందించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 26, వేల టీచర్ పోస్టులు, ఖాళీలు ఉన్నాయి. టీచర్ పోస్టుల తో పాటు MEO ,DEO ల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. పూర్తిగా ఇంచార్జీల తో కొనసాగుతుంది.

గురుకులాలు, హస్టల్స్ నిధులు లేవు నాణ్యమైన భోజనం లేదు ,త్రాగునీరు, మరుగుదొడ్లు సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. పుడ్ ఫాయిజాన్స్ అవుతున్న కనీసం స్పందించే వారు లేరు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిధులు లేవు, టాయిలెట్స్ లేవని అన్నారు.కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చల విడిగా లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారు. ఇంజనీరింగ్, మెడికల్ సీట్లకు ఫీజుల రెగ్యూలేషన్ ఉంది. కానీ పాఠశాల, ఇంటర్ కళాశాల ఫీజులు నియంత్రణ లేదు. ఫీజు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో 5,177 కోట్లు రూపాయాలు ఫీజులు పెండింగ్ లో ఉన్నాయి. గత ఐదు సంవత్సరాలుగా ఫీజులు విడుదల చేయక పోవడంతో పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా ఉన్నత విద్యకు కేంద్రాలు విశ్వ విద్యాలయాలు నేడు సమస్యలకు నిలయాలుగా మారాయని పేర్కొన్నారు.

బి.సి వసతిగృహాలకు ఆన్ లైన్ పద్ధతిలో ప్రవేశాలు జరిపే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని పాత పద్ధతిలో ప్రవేశాలు నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కారం చేయడానికి,తెలుసుకోవడానికి కనీసం ఇప్పటి వర, విద్యాశాఖ మంత్రి కానీ ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించలేదు. దీనికి బట్టి అర్థం అవుతోంది ఎంత చిత్తశుద్ధి విద్యారంగం పై ఉందో అని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్, జీప్ యాత్రలు నిర్వహిస్తున్నట్లు వారన్నారు. ఆగస్టు 4 తారీఖు నుంచి 9 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కార కోసం సైకిల్ యాత్ర ప్రారంభం అవుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు జిల్లా సహాయ కార్యదర్శిలు చింతల శివ, కాసుల నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియ రాజు, వేముల నాగరాజు జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్ , వట్టిపల్లి శివ, మేకల జలంధర్* లు పాల్గొన్నారు..



# అర్హులైన పేదలకు రెండు పడకల గదుల ఇండ్లను ఇవ్వాలి

**దేవరుప్పులవిశాల భారతి:** అర్హులైన నిరుపేద దళితులకే రెండు పడకల గదులఇండ్లు పంపిణీ చేయాలని దేవరుప్పుల మండల తహశీల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని అందజేసిన దేవరుప్పుల మండలకేంద్రం లోని కొత్తవాడకు చెందిన దళితులు. దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడలో దళితులకు 20 రెండుపడకల గదుల ఇండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా అట్టి ఇండ్లు పూర్తి కాకముందే అర్హులైన నిరుపేద దళితులకు కాకుండా ఇంతకుముందే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి సంక్షేమ పథకాలను లబ్ధిపొందినవాల్లు,ఆర్థికంగా ఎదిగిన వాళ్ళు రెండు,మూడు రోజుల ముందే అందులోకి వెళ్ళి నివాసం ఉంటున్నారు.కనుక అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసి,అర్హులైన వారిని గుర్తించి రెండుపడకల గదుల ఇండ్లను పంచి న్యాయం చేయాలని లేఖలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళితులు అనిల్,మహేష్,కళ్యాణ్,రాజు,ఎల్లయ్య,ఎలంద్ర,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్

**గరిడేపల్లి,విశాలభారతి:**గ్రామాల అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీ ఆవాస గ్రామం అయిన సుభాష్ నగర్ లో జెడ్పీటీసీ నిధుల నుండి విడుదల అయిన 3లక్షల డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అనేదాన్ని నిజం చేస్తూ సీఎం కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుగూలోతు కృష్ణ నాయక్ ,మాజీ జెడ్పీటీసీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్,గ్రామ సర్పంచ్ చిలక కాశయ్య,యంపిటిసి కడప ఇసాక్, యంపిడివో వనజ, గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా నాగయ్య, గ్రామ నాయకులు రేపూరి వీరస్వామి,యడవల్లి ఉపేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వరరావు, నంద్యాల సత్యనారాయణ రెడ్డి, గ్రామ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి సేవా దళం ట్రస్ట్ అధ్వర్యంలో ఘనంగా కేటిఆర్ పుట్టినరోజు వేడుకలు

**కోదాడ,విశాలభారతి:**వనపర్తి సేవా దళం ట్రస్ట్ చైర్మన్ వనపర్తి లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యుల అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు 47వ జన్మదినము సందర్భంగా మునగాల మండల పరిధిలోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేపించి వృద్ధులకు బట్టలు, బ్రెడ్, పండ్లు పంచి, మునిసిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ రాబోయ్యే రోజుల్లో అత్యున్నత పదవి అలంకరించి,ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు జరపాలి అని కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు సయ్యద్ బషీరుద్దిన్, ఎండీ సాదిక్, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, ట్రస్ట్ సభ్యులు మునగ శ్రీను, కోక్కు వినయ్, మైలారిశెట్టి పృథ్వి పాల్గొన్నారు.

# అతిధి అధ్యాపకులను తొలగించడం అన్యాయం

- -జీవో 1145 ప్రకారం అందరిని కొనసాగించాలి
- -నవీన్ మిత్తల్ ను కళాశాల విద్య కమిషనర్ గా తొలగించాలి
- పి డి ఎస్ యూ, పి వై ఎల్



**సూర్యాపేట,విశాలభారతి:**నవీన్ మిత్తల్ ను కళాశాల విద్యా కమిషనర్ గా తొలగించాలని కలెక్టర్ కు వినతి పత్రం ను పి డి ఎస్ యు పి వై ఎల్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ ,పి వై ఎల్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు నల్గొండ నాగయ్య, దారావత్ రవి లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది గెస్ట్ లెక్చరర్స్ గా పనిచేస్తున్నారు. వీరు త్రీ మెన్ కమిటీ ద్వారా నియమించబడి, నిబంధనల ప్రకారం పీజీలో మెరిట్ ఉండి, ఇంటర్వ్యూని ఎదుర్కొని, డెమో ఇచ్చి సెలెక్ట్ అయ్యారు.గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న లక్షలాదిమంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పుతున్నారు. కానీ నేటికీ వీరికి ఉద్యోగ భద్రత లేదు. ఉదయం నుండి సాయంత్రం వరకు రెగ్యులర్ లెక్చరర్ లాగానే పనిచేస్తున్న వీరికి అరాకొరగా జీతాలు అందుతున్నాయి. పండుగలు, సెలవులు వస్తే ఆ మాత్రం జీతం కూడా రాకుండా నష్టపోతున్నారు. అయినా అనేక సమస్యలను ఎదుర్కొంటూ గెస్ట్ లెక్చరర్స్ గా తమ సేవలను అందిస్తున్నారు. ఇటీవలే ప్రభుత్వం జీవో 1145 విడుదల చేసి అందరిని కంటిన్యూ లేదా రెన్యువల్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. అయినా కళాశాల విద్యా కమిషనర్ ఏకపక్షంగా అందరినీ తొలగించి కేవలం పీజీలో మెరిట్ ప్రకారం తిరిగి గెస్ట్ లెక్చరర్ల నియామకాలను భర్తీ చేస్తామని ప్రకటించాడు. ఇది ఇప్పటికే పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్ లకు తీవ్రమైన అన్యాయం చేయడమే. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇటీవలే గెస్ట్ లెక్చరర్స్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామనీ ,వారి వేతనాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. దీనిని అమలు చేయాలని, జీవో నెంబర్ 1145 ప్రకారం గెస్ట్ లెక్చరర్స్ అందర్నీ కొనసాగించాలని కోరుతున్నాము. గెస్ట్ లెక్చరర్ల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తున్న నవీన్ మిత్తల్ ను వెంటనే తన పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు), ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) జిల్లా కోశాధికారి బండి రవి, సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఆర్మూర్, విశాలభారతి:**సోమవారం నందిపేట్ మండల కేంద్రంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరపడం జరిగింది. నందిపేట నందికేశ్వర ఆలయంలో కేటీఆర్ ఆయురారోగ్యాలు కలిగి ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు చేశారు , కే టి ఆర్ 47వ జన్మదినం సందర్భంగా 47వ, మామిడి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నందిపేట మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, జడ్పిటిసి ఎర్రం యమునా ముత్యం, పట్టణ అధ్యక్షుడు భాస్కర్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు మురళి, బజరంగ్ ఉప సర్పంచ్ భరత్, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, మజారుద్దీన్, అహ్మద్ ఖాన్, హుస్నుద్దిన్, వార్డు మెంబర్లు మన్నూర్ భూమేష్, క్లబ్ గంగాధర్, గంధం సాయిలు, రఫీ ఖాన్, సలీం, మదర్, నాని, మైనార్టీ నాయకులు పాషా, బుడ్డ శివ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామికి లక్ష తులసి పూజ

-ఘనంగా బదరీనారాయణ స్వామి తిరునక్షత్ర వేడుకలు

**సూర్యాపేటవిశాలభారతి:**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం రోజున బదరీ నారాయణస్వామి తిరునక్షత్రం పుట్టినరోజు పురస్కరించుకొని స్వామివారికి లక్ష తులసి పూజ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లని చక్రవర్తుల వేణుగోపాలచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారిని అమ్మవార్లను ప్రత్యేక మండపంలో అలంకరించి వికాస తరంగిణి ఆండాళ్ గోష్టి భక్తులు విష్ణు సహస్రనామాలు పఠిస్తూ లక్ష తులసి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీహరి ఆచార్యులు, సంకర్షణాచార్యులు హరిచరణ్ ఆచార్యులు, ఫణి కుమార్ ఆచార్యులు, కార్యనిర్వాహణాధికారి వై శ్రీనివాసరెడ్డి వికాస తరంగిణి ఆండాళ్ గోష్టి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తదియారాధన అన్న ప్రసాదాలు అందజేశారు.

**నేడు సుదర్శన హోమం**

మంగళవారం రోజున శ్రీ సుదర్శన జయంతిని పురస్కరించుకొని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో సుదర్శన యాగాన్ని మహా పూర్ణాహుతిని నిర్వహిస్తున్నట్లు వేణుగోపాలాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించాలని కోరారు.



# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

**నూతనకల్- విశాలభారతి:**

గ్రామ రెవిన్యూ సహాయకులకు పే స్కేల్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఇవ్వడంతో మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి బొమ్మ దగ్గర గ్రామ రెవెన్యూ సహాయకులు కెసిఆర్ చిత్రపటానికి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ,విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు .అనంతరం ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామ రావు పుట్టినరోజును కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు. ఎండి జహంగీర్, జిల్లా కన్వీనర్ జి. మధుసూదన్ రావు, సుధాకర్, నాగేశ్వర్ రావు, సైదులు, భిక్షం రెడ్డి, ఇద్దప్ప, లక్ష్మి బాయ్, మల్లీశ్వరి, రమ తదితరులు పాల్గొన్నారు.



# కదం తొక్కిన సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు

- కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలి
- కలెక్టర్ ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేత

**నల్లగొండవిశాలభారతి**:తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖలో కీలక భూమిక పోషిస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలని పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర నాయకులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోయ శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యాశాఖలో కీలక భూమిక పోషిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతోకూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగుల నియామకంలో వేయిటేజీ కల్పించాలని, మరణించిన అలాగే గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అన్నారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టులో జిల్లా మరియు మండల స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్పిలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, కేజీబీవీ యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు పీఈటి ఏఎన్ఎం అకౌంటెంట్ కంప్యూటర్ టీచర్లు ఒకేషనల్ ఇన్స్ట్రక్షన్స్, వంట మనుషులు వాచ్మెన్లు అటెండర్లు మరియు డిపిఓ స్థాయిలో ఏపీఓ సిస్టం అనలిస్టు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు టెక్నికల్ పర్సనల్ ఆఫీస్ సబార్డినేటర్స్ పనిచేస్తున్నారని వీరందరి యొక్క సమస్యలను పరిష్కరించాలంటే క్రమబద్ధీకరణ ఒకటే సరైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంతోష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు బొంత సుజాత, ప్రధాన కార్యదర్శి వెంకన్న, గౌరవ అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, అంబటి శ్రీనివాస్, బ్రహ్మాచారి, ఆవుల గీత, సిఆర్పి జాన్ కిషోర్ జయ కాంత్, ప్రవల్లిక, సరిత, వరలక్ష్మి , జిల్లాలో ఉన్న అన్నీ విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఖేడ్ ఆర్డీవోగా కొమురయ్య.

**నారాయణఖేడ్ విశాలభారతి:**నారాయణఖేడ్ డివిజన్ ఆర్డిఓగా కొమురయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఇక్కడ ఆర్డీవో గా పని చేసిన అంబదాస్ రాజేశ్వర్ మెదక్ ఆర్డీవోగా బదిలీ కాగా, మహబూబాబాద్ ఆర్డీవో గా పని చేసిన కొమరయ్యను నారాయణ ఖేడ్ కు ప్రభుత్వం బదిలీ చేసింది.

# ఎస్ ఎస్ కే క్షత్రియ సమాజ్ ఆర్మూర్ అధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారం



**ఆర్మూర్ విశాలభారతి:** ఎస్ ఎస్ కే క్షత్రియ సమాజ అధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు సన్మానించిన ఎస్ ఎస్ కే ప్రాంతీయ సమాజ్ అధ్యక్షుడు విశ్వనాథ్ రవీందర్ ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ పండిత్ వినితపవన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా సన్మానించారు ప్రాంతీయ సమాజ్ ఆర్మూర్ సమాజం విద్యార్థులకు ప్రోత్సాక కార్యక్రమాలు చేయడం అభినందనీయం ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు పై చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉంటారని తెలిపినారు క్షత్రియ విద్యార్థులు మన భారత దేశం గర్వించే విధంగా విద్యను అభ్యసించలని కోరారు, మున్సిపల్ చైర్మన్ పండిత్ వినిత పవన్ మాట్లాడుతూ ఆర్మూర్ సమాజానికి అభినందిస్తూ మన సమాజంలోని పిల్లలు అన్ని రంగాల్లో ఉన్నారని తెలుపుతు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఆర్మూర్ సమాజంఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సహకారంతో దినదిన అభివృద్ధి చెందడం జరుగుతుంది అందులో భాగంగా సహస్త్రార్జున మందిరానికి, లక్ష్మీ నారాయణ మందిరానికి పెర్కిట్, మామిడిపల్లి సమాజములకు నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు, అంతే కాకుండా హైదరాబాద్ లోని ఉప్పల్ బాగాయత్ లో అత్యంత కరిదైన 30 గుంటల భూమిని దాదాపు 30కోట్ల విలువైన భూమిని మన సమాజానికి ఇప్పించిన ఘనత ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి దక్కుతుంది అని తెలిపినారు,ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షుడు హజరి అంతజి మదన్ మోహన్ కార్యదర్శి బారాడ్ గంగమోహన్ గార్ల అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎస్ కే ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ బాల్ కిషన్,టాంక్ విష్ణు, అల్జాపుర్ శ్రీనివాస్,వైద్య దినేష్, పూజారి రాజేశ్వేర్, కందేష్ శ్రీనివాస్,పండిత్ ప్రేమ్, రెడ్డి ప్రకాష్, జేస్సు ఆనంద్,పట్టణ కౌన్సిలర్స్ కందేశ్ సంగీత, అల్జపూర్ రేవతి,బాదం రాజ్ కుమార్,జనార్దన్ రాజు, బారడ్ రమేష్,గటడి కిషన్ డీకే శ్రీనివాస్, వైద్య సంజయ్,గటడి రాజేష్,బాదం రాజేందర్, షికారి శ్రీనివాస్ బారడ్ కిషోర్,కార్యవర్గ సభ్యులు యువజన సమాజ్ అధ్యక్షుడు జి వి ప్రశాంత్, కార్యదర్శి శ్రీను రాజేష్, యువజన కార్యవర్గసభ్యులు సమాజ పెద్దలు,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...



# మూడు పంటలు పండించే బిఆర్ఎస్ ను మూడోసారి గెలిపించండి.

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.

**నడిగూడెంవిశాలభారతి:**మూడు పంటలు పండించే బిఆర్ఎస్ ను మూడోసారి గెలిపించాలని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరి ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండలంలోని రత్నవరం గ్రామంలోని రైతు వేదిక వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పేలిపోయే ట్రాన్స్ఫార్మర్స్, కాలిపోయే మోటార్లు అని వ్యవసాయం చేయాలంటే రైతులు ఎంతో ఇబ్బందులు పడేవారని తెలిపారు కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంట్ సరిపోతదంటున్నారని రైతులు ఆలోచించాలన్నారు.3 గంటల కరెంట్ అందించే పార్టీ కావాలా 3 పంటలకు 24 గంటల ఉచిత కరెంట్ అందించే బీఆర్ఎస్ బి ప్రభుత్వం కావాలో ఆలోచన చేయండిని కోరారు. 24 గంటల కరెంట్ తో పాటు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతు బంధు అందించడం ,కృష్ణా, గోదావరి బేసిన్ నుండి సాగునీటిని అందించడం కారణంగా సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే మళ్ళీ రాష్ట్రం అందకరంలోకి వెళుతుందన్నారు. కరెంట్ కోసం బావుల దగ్గర రైతులు పడికాపులు కాసే పరిస్థితి వస్తుందన్నారు. అన్ని రంగాలపైన , తెలంగాణ రాష్ట్రంపైన సమగ్ర అవగాహన కలిగిన వ్యక్తి ఒక్క కేసీఆర్ మాత్రమేనని ఆయన నాయకత్వమే ఈ రాష్ట్రానికి శ్రీ రామ రక్ష అన్నారు. విద్యుత్ కొనుగోలులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్ లు గోసుల రాజేష్, పుట్టా రమేష్, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, సమన్వయ కమిటీ సభ్యులు పాలడుగు ప్రసాద్, దేవబత్తిని సురేష్ ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దేవబత్తిని వెంకట నరసయ్య, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తెలంగాణ సర్కార్ కృషి

- షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్ నగర్ విశాలభారతి:**ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తెలంగాణ సర్కార్ ఎంతో కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామంలో 5.65 కోట్లతో నిర్మించిన కస్తూర్బా నూతన పాఠశాల భవనంను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తెలంగాణ సర్కార్ పెద్దపీట వేసిందని,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా రెసిడెన్షియల్ గురుకులాల ఏర్పాటు చేసి నాణ్యతతో కూడిన విద్యనందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షరీఫాబేగంజహంగీర్, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు నర్సింహా రెడ్డి, ఆంజనేయులు, రాంరెడ్డి, లింగం, బాలరాజ్,నాయకులు శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ, గోపాల్, దర్గా వెంకటేష్, రాంచంద్రయ్య,తహసీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

**సుల్తానాబాద్ విశాలభారతి:**వీఆర్ఏలను పర్మినెంట్ ఉద్యోగులుగా చేసినందుకు కెసిఆర్ చిత్రపటానికి సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వీఆర్ఏలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏలు మాట్లాడుతూ.. మా సేవలను గుర్తించి మమ్మల్ని పర్మినెంట్ ఉద్యోగులుగా చేసినందుకు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి రఫిక్, శ్రీనివాస్, పోచంపల్లి శ్రీనివాస్, సంపత్, సింధు ప్రియా, శ్రీలత, రజిత, స్వాతి తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.



# కేంద్రం నిర్లక్ష్యం రాష్ట్రం ఔదార్యం

- ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్.
- పనుల జాప్యం సీఎం కేసీఆర్ అసహనం
- ప్రజల సౌకర్యార్థం బీటీ రోడ్డు వేయాలని ఆర్ అండ్ బీ మినిస్టర్‌ను ఆదేశించిన సీఎం .
- వెంటనే పనులు ప్రారంభించాలని సూచన.
- సీఎంకు కృజ్ఞతలు తెలిపిన మంత్రి మల్లారెడ్డి.
- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

మేడిపల్లివిశాలభారతి:ప్రజల, వాహనాదారుల అవస్థలను తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఔదార్యం చాటుకుంది. ఐదు సంవత్సరాల కిందట శంకుస్థాపన చేసిన ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు పనుల జాప్యంపై, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై సీఎం కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు వరంగల్ జాతీయ రహదారిపై చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు ఈ రోడ్డును ఆధునీకరించాల్సి ఉంటుంది. కానీ ఎలివేటెడ్ కారిడార్ పనులు మరో రెండు మూడేండ్లైనా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలోనే మంత్రి చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సీఎం కేసీఆర్‌ను కలిసి ఉప్పల్, నారపల్లి రోడ్డు పరిస్థితిని వివరిస్తూ ఓ వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్ ఉప్పల్ నుంచి నారపల్లి సీపీఆర్ఐ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులతో నిమిత్తం లేకుండా, ప్రజల, వాహనాదారుల సౌకర్యార్థం కారిడార్‌కు రెండు వైపుల నాణ్యమైన బీటీ రోడ్డు వేయాలని ఆర్ అండ్ బీ మినిస్టర్ వేముల ప్రశాంత్ రెడ్డిని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఉప్పల్, నారపల్లి మీదుగా యాదాద్రి, వరంగల్ వరకు లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తున్న రోడ్డును వెంటనే ఆధునీకరించాలని, ఎన్నినిధులు ఖర్చు అయినా సరే సాధ్యమైనంత త్వరగా బీటీ రోడ్డు వేయాలని సీఎం కేసీఆర్ మంత్రితో పాటు ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులను సూచించారు. లక్షల మంది ప్రజల వాహనాదారుల ఇబ్బందులను గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నో ఇబ్బందులున్నా.. భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించామని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని, ఐదు సంవత్సరాల కిందట మొదలు పెట్టిన పనులు నేటి వరకు 50శాతం కూడా పూర్తి చేయకపోవడం శోచనీయం అన్నారు. ఉప్పల్, పీర్జాదిగూడ మీదుగా రాకపోకలు సాగించే వాహనాదారుల, ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు కేంద్రం చేయాల్సిన పనులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి మల్లారెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమోషన్ విధి నిర్వహణలో బాధ్యతలను పెంచుతుంది

- ప్రమోషన్ పొందిన ఇన్స్పెక్టర్లకు అభినందన
- -విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటు పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి
- కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసు చేయుత ద్వారా ఆర్థిక సహకారం అందజేసిన
- సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్




**సూర్యాపేట-విశాలభారతి:** సూర్యాపేట జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లో ఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న నలుగురు ఎస్సైలు డానియల్, నాగభూషణం, శివ కుమార్, మహేష్ పోలీసు ఇన్స్పెక్టర్స్ గా ప్రమోషన్ పొందారు. ప్రమోషన్ పొందిన నలుగురు ఇన్స్పెక్టర్స్ సోమవారం జిల్లా ఎస్పీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ ప్రమోషన్ పొందిన సిబ్బందికి స్టార్స్ ను అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించినారు. పోలీసు ఉద్యోగం అనునిత్యం సవాళ్ళతో కూడినదని సవాళ్లను అధిగమిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, ప్రమోషన్ విధి నిర్వహణలో బాధ్యతలను పెంచుతుందని, ప్రజల అంచనాలకు, అధికారుల అంచనాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ ప్రమోషన్ పొందిన సిబ్బందికి తెలిపినారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి శ్రీనివాస్, డీసిఆర్బి ఇన్స్పెక్టర్ రాజేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగార్జున, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము, పోలీసు సంఘం అధ్యక్షులు రామ చందర్ గౌడ్, శ్రీనివాస రావు, సిబ్బంది ఉన్నారు.

**పోలీసు చేయూత**

సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మధు అకాలంగా మరణించడం జరిగినది. అతని కుటుంబ సభ్యులకు సూర్యాపేట జిల్లా పోలీసు చేయూత పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కుటుంబాల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎలాంటి అవసరం ఉన్న నేరుగా కలవచ్చునని మధు కుటుంబ సభ్యులకు ఎస్పీ తెలిపినారు.

**పోలీస్ గ్రీవెన్స్ డే**

ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 11 మంది ఫిర్యాదుదారులు రాగా, ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఫోన్ ద్వారా ఎస్పీ ఆదేశించారు.



# నూతన ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయం ప్రారంభం

**మణుగూరు, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా పినపాక నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కృష్ణ మోహన్, కార్యదర్శి శ్రీహరి మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఎమ్మెల్యే రేగా కాంతారావుని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడూతూ మీడియా మిత్రులు అందరూ ఐక్యత గా ఉంటూ నియోజకవర్గం లోని సమస్యలను, ప్రభుత్వం దృష్టి కి తీసుకురావాలని తద్వారా నియోజక ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రయత్నం చేయాలని అన్నారు. అనంతరం పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# కృషి విజ్ఞాన్ కేంద్రంలో కుట్టుమిషన్లు

- దుస్తుల తయారీ పై యువతులకు శిక్షణ
- కెవికె ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్

**గరిడేపల్లి, విశాలభారతి:** కేవికే లో యువతులకు నెల రోజుల పాటు కుట్టుమిషన్లుదుస్తుల తయారీ పై యువతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిసున్నట్లు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంది తెలిపారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకే లో యువతులు మరియు గృహిణులు వారియొక్క కాలి సమయంలో దుస్తులను కుట్టుకుని దుస్తుల తయారీ ద్వారా ఖర్చులను ఆదా చేసుకోవచ్చని మరియు దీని ద్వారా స్వయం ఉపాధిని కూడా పొందవచ్చని కేవికే ఇంచార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ అన్నారు.కుట్టు మిషన్లు దుస్తుల తయారీలో తగు వృత్తి నైపుణ్య శిక్షణను మాస్టర్ ట్రైనర్ ద్వార వివిధ రకాల దుస్తులను కుట్టే విధానం నేర్చుకునేలా ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి,తదుపరి బ్యాంక్ ల ద్వార రుణ సదుపాయం పొందటానికి కూడ అవగాహన కల్పిస్తూ తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు .ఈ శిక్షణ కార్యక్రమంలో గడ్డిపల్లి, దుపహడ్ ,ఎల్లకుంట గ్రామాలకు చెందిన 20 మంది యువతులు పాల్గొన్నారు.



# సఫాయి కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలి

**బాల్కొండ, విశాలభారతి:** గ్రామపంచాయతీలో పని చేస్తు మృతిచెందిన సఫాయి కార్మికులకు రూ .10లక్ష భీమ సౌకర్యం కల్పించాలని బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ కారోబార్ల మండల అధ్యక్షుడు పాదం బాలయ్య ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె 19వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు.జీవో నెం 60 ప్రకారం పనికి తగిన కనీస వేతనాలు కేటగిరి వారిగా చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రహత్ నగర్ గ్రామంలో పని చేస్తున్న సఫాయి కార్మికురాలు కొమ్ము సుశీల అకస్మాత్తుగా మరణించారు.ప్రభుత్వం పనిలో ఉండి చనిపోయిన సఫాయి కార్మికురాలు సుశీలకు ఎక్స్ గ్రేషియా 10 లక్షల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐ.ఎఫ్.టి.యు జేఏసీ రాష్ట్ర నాయకులు ఖాజమొయినుద్దిన్,భాస్కర్,రాజేశ్వర్,అరవింద్,అల్తాఫ్,కొండూరు బాలయ్య మాట్లాడుతూ సమ్మె పైన స్పష్టమైన ప్రకటన వచ్చే వరకు విరమించేది లేదని తెలిపారు.ఈ నెల 27వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముట్టడించడం జరుగుతుందని అన్నారు.కారోబర్,బిల్ కలెక్టర్ లకు అర్హత ఉన్న వారికి పంచాయతీ సహయ కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ ఈపీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు.అనంతరం ఊరేగింపుగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో పసుల ముత్తెన్న,ఎట్టెపు గంగా నర్సయ్య,మేష రమేష్, బాజం రమేష్,రాజన్న, శేఖర్,ప్రశాంత్,నవీన్,నర్సయ్య,గణేష్,గంగవ్వ,బాల గంగు,గ్రామపంచాయతీ కారోబార్లు, అటెండర్లు ,ఎలక్ట్రిషన్లు,వాటర్ మెన్లు, ట్రాక్టర్ డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సమస్యలను గుర్తించాలి

**మహబూబాబాద్, విశాల భారతి:** ఓటరు తన ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఇటువంటి సమస్యలు లేకుండా వినియోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో రాబోయే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి సమస్యలు లేకుండా వినియోగించుకునే విధానంపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ లతో కలిసి కలెక్టర్ పోలీస్ అధికారులతోనూ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఈ ఆర్ వో లు ఎస్ హెచ్ జి లు సెక్టార్ అధికారులు బృందంగా ఏర్పడి సమస్యాత్మకమైన మండలాల లోని గ్రామాలలో పర్యటించి సమస్యలను అవగాహన చేసుకోవాలన్నారు.



అందుకు తగినట్లుగా చర్యలు తీసుకునే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల పరిశీలన అధికారులు ఆయా గ్రామాలలో పర్యటిస్తారని ముందస్తుగా అధికారులు ఓటర్లకు కలిగే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటింగ్ పారదర్శకంగా జరిగేలా ప్రతి ఓటరు స్వేచ్ఛ వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. గతంలో ఎన్నికలు నిర్వహించిన అధికారుల అనుభవాలను పరిగణనల్లోకి తీసుకోవాలని, పోలింగ్ సమస్యలు సమీక్షించుకోవాలని ప్రజాభిప్రాయ సేకరణ అత్యంత అవసరమన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ల ను సందర్శించాలని సంబంధిత అధికారులచే మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల అధికారులకు అవసరమైన వాహనాలను సమకూర్చేందుకు మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ ముందస్తు ప్రణాళిక చేసుకోవాలన్నారు ఓటర్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 పై ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామాలలో సేకరించిన సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ బహిర్గతం చేయరాదని గోప్యంగా ఉంచుకొని అందుకు తగినట్లుగా ప్రణాళిక చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పీ చెన్నయ్య జిల్లా అధికారులు పోలీస్ అధికారులు తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**పాలేరు, విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కారణజన్ముడు అని ఎంపీపీ బోడ మంగీలాల్, మండల పార్టీ అధ్యక్షుడు, భాషబోయిన వీరన్న అన్నారు. పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలసి మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయే సత్తా ఉన్న యువ నాయకులు ప్రపంచానికి ఐటీ రంగానికి ఐకాన్ గా మారినటువంటి నాయకులు కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫారం అధ్యక్షుడు గుగ్గిల్ల అంబేద్కర్, సర్పంచులు , బోడ మచ్చా నాయక్, నాయకులు, బానోత్ రవి, పోలే పొంగు వెంకటేశ్వర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 27న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి

- ఆగస్టు మొదటి వారంలో చలో అసెంబ్లీ
- గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ ఏజే రమేష్

**మణుగూరు, విశాలభారతి:** జాతీయ విపత్తుల చట్టం ఉపయోగించిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విరమించేది లేదని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ ఏ జే హెచ్చరించారు, సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ మధు సూదన్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ యూసఫ్ కన్వీనర్ జాడి సురేష్ నాయకులు వెంకన్నల ఆధ్వర్యంలో సమ్మె శిబిరాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న కార్మికులకు జేజేలు పలికారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా మొండివైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు. సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు 27వ తేదీన కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే ఆగస్టు మొదటి వారంలో చలో అసెంబ్లీ ముట్టడిస్తామన్నారు. కార్మికులను అనేక రకాలుగా ఇబ్బందుల గురిచేస్తూ సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు పంనుతున్నదన్నారు. కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కార్మిక సమ్మె విచ్ఛిన్నం చేస్తే సహించేది లేదన్నారు కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు కార్మిక సంఘాల నాయకులు ఉప్పతల నరసింహారావు, మిడిదొడ్ల నాగేశ్వరరావు గౌస్, వెంపటి రంగా దొడ్డి శంకరయ్య, గాజుల వెంకటయ్య, రాములు సదానందం, రమేష్, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఐటీకి బ్రాండ్ అంబాసిడర్ కేటీఆర్

- తండ్రికి తగిన తనయునిగా ప్రజాసేవ చేస్తున్న యువ నాయకుడు
- గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగా సుమారు 2 వేల గొడుగులను పంపిణీ చేసిన రేగా

**మణుగూరు, విశాలభారతి:** మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ & ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా, గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సోమవారం నాడు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు గులాబీ కలర్ సింబల్ తో ప్రత్యేకంగా చేపించిన సుమారు 2000 గొడుగులను వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఐటీ కి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కేటీఆర్ చిరకాలం ప్రజా సేవలో సేవ కొనసాగాలని అన్నారు, ప్రజలందరి ఆశీర్వాదంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు, గొప్ప నాయకుడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రివర్యులు కేటీఆర్ ని ఆయన అన్నారు, ఆశయ సాధన కోసం తండ్రి ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రతిపక్ష పార్టీలకు సింహ స్వప్నంగా మారి రాజకీయాలలో అపరచానిక్యుడిగా విజయాలు కొనియాడారు, తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలుపుతున్న యువ నాయకుడు కేటీఆర్ అన్నారు, నేడు యువత అంతా కేటీఆర్ బాటలో పరిగెడుతున్నారని ఆయన అన్నారు.

# సాయి ప్రియ సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలు

- కలెక్టర్ కి ప్రజావాణిలో రచ్చ కిషన్ వినతిపత్రం



**మేడిపల్లి, విశాలభారతి:** మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతాపూర్ సాయి ప్రియా కాలనీలోని సర్వే.నెం 1,10,11 సీలింగ్ భూమిలో సర్వే.నెం 5, 8, 9 వేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీంతో ఈ భూమి సీలింగ్ భూమి అని గతంలోనే కంచవేశారు. కానీ జీవో .నెంబర్ 118 రావడంతో ఖాళీగా ఉన్న సీలింగ్ ప్లాట్లతో రాత్రికి రాత్రి చిన్న చిన్న రూములు వేసి అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని మేడిపల్లి తాసిల్దార్ కు, మున్సిపల్ కమిషనర్ కు ఇంటి నెంబర్లు కేటాయించవద్దని, మీటర్లు ఇవ్వవద్దని విద్యుత్ (ఎస్.ఈ) కి ఫిర్యాదు చేశాం. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వెంటనే ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బి.కే.ఎం.యు మండల అధ్యక్షులు భూతం ఐలయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మంత్రి కేటిఆర్ బర్త్ డే సందర్భంగా..

- **మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**

**పటాన్ చెరు, విశాలభారతి**
టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మొక్కలు నాటారు. మున్సిపల్ పరిధిలోని నర్రెగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం కాలనీలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బాల్రెడ్డి, సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గోపాల్, చంద్రశేఖర్,కాప్షన్ సభ్యులు యూనుస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చౌటకూరి మహిపాల్ రెడ్డి, కొండకల్ శ్రీనివాస్, ఉపఅధ్యక్షుడు నల్ల మాధవరెడ్డి. కాలనీవాసులు పాల్గొన్నారు.









# మంత్రి రామన్న ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి

- **నీలం మధు అంటే కేటిఆర్ మనిషి అంటారు**
- **కేసీఆర్ సార్, మంత్రులు కేటిఆర్, హరీష్ రావుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి**
- **పటాన్ చెరు గడ్డపై బీసీ జెండా ఎగరేస్తాం**
- **బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు-విశాలభారతి**

రాష్ట్రా ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట కల్వకుంట్ల తారక రామారావు(కేటిఆర్) ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆకాంక్షించారు. రామన్న యువతకు ఆదర్శం, మాకు స్ఫూర్తిదాయకమని ఆయన చెప్పారు. నీలం మధు ముదిరాజ్ అధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు మండలంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ఇస్నాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నీలం మధు మాట్లాడుతూ మంత్రి రామన్న ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని తుల్జా భవాని అమ్మవారిని కోరినట్టు చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గంలో తనకు మంత్రి కేటీఆర్ మనిషి, ఆయన తమ్ముడు అని అంటారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సార్, మంత్రులు కేటీఆర్ హరీష్ రావుల దయ ఎల్లప్పుడు తనపై ఉంటుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో మంత్రి కేటీఆర్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ఖ్యాతిని ఆయన విశ్వవ్యాప్తం చేస్తున్నారని ప్రశంసించారు. మంత్రి కేటీఆర్ స్ఫూర్తితోనే తాను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, టిఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ ను ఆశీర్వదించి పటాన్ చెరు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుకుందామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కెసిఆర్ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అవసరమని చెప్పారు. దివ్యాంగులకు పెన్షన్ పెంచి సీఎం కేసీఆర్ వారికి భరోసాగా నిలిచారని, అందరితో సమానంగా దివ్యాంగులు ఎదగాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. బీసీ, బహుజన బిడ్డనైన తనకు వారి ఆశీస్సులు ఉంటాయని, పటాన్ చెరు గడ్డపై బీసీ జెండా ఎగరేస్తామని నీలం మధు ముదిరాజ్ తెలిపారు.





# కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన..
# కాంగ్రెస్ పార్టీ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. జిన్నారం మండలం దాచారం గ్రామంలోని వీరేష్ తల్లి నరసమ్మ, కొర్లకుంట గ్రామంలోని రాజు తండ్రి రాములు ఇటీవల మృతి చెందారు. సోమవారం వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. నల్తూరు గ్రామానికి చెందిన సురేష్ (కెఎస్జి యువసేన ప్రెసిడెంట్), అదే గ్రామానికి చెందిన రాజు, భాస్కర్ కూతురు వివిధ కారణాలతో అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని వారి నివాసాలకు వెళ్ళి పరామర్శించి, ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్స్ వడ్డె క్రిష్ణ, నర్సింగ్ రావు, ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.







# పటాన్ చెరులో ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

- **ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**
- **ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, హరితహారం**

**పటాన్ చెరు, విశాలభారతి :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఐటీ రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి యువతకు ఆశా కిరణంగా నిలిచిన మహోన్నత నాయకుడు మంత్రి కేటీఆర్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,



పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, హెచ్డిసి కమిటీ మెంబర్ శ్రీను, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**అనాధ ఆశ్రమంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు..**

మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు అనాధ ఆశ్రమాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారకరామారావు గారి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని మహిమ మినిస్ట్రీస్ అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. తన పుట్టినరోజును హంగు ఆర్భాటాలకు దూరంగా నిరుపేదల సంక్షేమానికి అండగా నిలుస్తూ నిర్వహించాలన్న మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు..మహిమా మినిస్ట్రీస్ అనాధ ఆశ్రమాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనాధ పిల్లలతో కలిసి టిఫిన్ చేశారు. కొద్దిసేపు వారితో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఆశ్రమంలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ సొంత నిధులతో భోజనం, యూనిఫామ్, ఉన్నత విద్యను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## మైనార్టీల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

- **లక్ష సాయంతో మైనార్టీల జీవితాల్లో కొత్త వెలుగులు**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, విశాలభారతి:** రాష్ట్రంలోని మైనార్టీల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకం ప్రకటించడం పట్ల పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నూతన పథకం మైనార్టీల ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. విద్య, ఉపాధి సహా పలు రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తూ మైనార్టీల్లోని పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కృషి కొనసాగుతున్నదన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని మైనార్టీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి మొక్కలను నాటారు. మున్సిపల్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు సిబ్బందితో కలిసి చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాధిక, మేనేజర్లు నిర్మలారెడ్డి, మల్లికార్జున స్వామి, ఏ ఈ శ్రీకాంత్ మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడికి ఆర్థిక సాయం

**అనంతగిరి, విశాలభారతి:** మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగా అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతున్న చెవుల నరేందర్ అనే వ్యక్తికి తనతో 10వ తరగతి చదివిన మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ కుటుంబానికి అండగా ఉంటామని ఇప్పటివరకు మిత్రులందరికీ 20 వేలకు పైగా అందజేశామని మునుముందు కూడా మరికొంత ఆర్థిక సాయంని అందిస్తామని వారు తెలిపారు. అనంతరం చదువుకున్న రోజుల్లో వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.





# ఐటి రంగానికి ఐకాన్ గా కేటీఆర్

**మంత్రి సత్యవతి రాథోడ్**

**మహబూబాబాద్, విశాల భారతి:** భారతదేశంలో హైదరాబాద్ నగరాన్ని ఐటి రంగాన్ని ప్రథమ స్థానానికి తీసుకొచ్చి కేటీఆర్ ఐకాన్ గా మారారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 47వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కేటీఆర్ చేసిన సేవలను వివరించారు. ఐటీ రంగంలో ప్రథమ స్థానంలో ఉంచి,వారు సాధించిన ప్రగతి, అభివృద్ధిని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకే కాకుండా భారత యువతకు కేటీఆర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు, శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్, ఆర్ సి ఓ రాజలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో డాక్టర్ బి.ఎస్.రావు సంస్మరణ సభ

**హాజరైన శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీ విద్య.**



**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి:** ప్రముఖ విద్యావేత్త శ్రీ చైతన్య ఇండియా సంస్థల ఫౌండర్ గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోని వైస్రాయ్ గార్డెన్ లో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫౌండర్ డాక్టర్ బి ఎస్ రావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠలావు హాజరై మాట్లాడారు.. శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల కు ఎంతో భవిష్యత్తును ఇచ్చేయని, విద్యా సంస్థల లో బోధిస్తున్న విద్య ఎంతో నాణ్యమైందని తెలిపారు. విద్యాసంస్థల ఫౌండర్ డాక్టర్ బి.ఎస్.రావు అకాల మరణానికి చింతిస్తున్నట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, శ్రీ చైతన్య బ్రాంచ్ టు ప్రిన్సిపల్ ఎలీషా, నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రతిమా రాజ్, తో పాటు ఆర్ ఐ లు రాజు, ఏజీఎం కనకరాజు, ఉపాధ్యాయులు డాక్టర్ బి.ఎస్.రావుకు నివాళులర్పించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి, ఐఐటి, లలోని ర్యాంకులు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫౌండర్ డాక్టర్ బి. ఎస్. రావు ఎంతో కృషి ఉందని కొనియాడారు.



## బడుగులకు బాసటగా తెలంగాణ సర్కారు

**ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ.**

**ముషీరాబాద్,విశాల భారతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కులవృత్తులను ఆర్థికంగా ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిందని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ ఆరోపించారు. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల హాయంలో బీసీల బడ్జెట్ 4,000 వేల కోట్లకు దాటలేదని విమర్శించారు. ఈ మేరకు కోడూరు సత్యనారాయణ సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చారని కొనియాడారు. దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ అమలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం బడుగులకు బాసటగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోల్పోయిన కుల వృత్తుల కుటుంబాల్లో ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా తెలంగాణ సర్కార్ అధిక ప్రాధాన్యతను కల్పించిందన్నారు. కులవృత్తుల్లో సంచార జాతుల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిని పెంచుకునేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దీని ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంబిసి కార్పొరేషన్, రజక ఫెడరేషన్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా అవగాహన కల్పించి కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చారని తెలిపారు. అలానే బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు అందించడం ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా పుస్తకాలు పంపిణీ'





**తుర్కయంజాల్విశాలభారతి:** బీఆర్ఎస్ రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా తుర్కయంజాల్లో వినూత్న రీతిలో విషెస్ చెప్పారు. బీఆర్ఎస్ తుర్కయంజాల్ యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకుర్మ కార్తీక్ తన సొంత ఖర్చులతో శ్రీశ్రీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్‌లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలన్నసంకల్పం కేటీఆర్‌కు మరింత పెరగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అతి తక్కువ కాలంలో అభివృద్ధి చేసి చూపించిన తమ నేత కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, సీనియర్ నాయకులు కాకుమాను చిన్నయ్య, కొంతం యాదిరెడ్డి, పొలిశెట్టి ప్రేమ్‌కుమార్, తుమ్మలపల్లి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అశ్విని, కాకుమాను రూపేష్‌కుమార్, మేతరి శంకర్, స్కూల్ హెచ్ఎం కాట్రోత్ తావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శాలిగౌరారం మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**శాలిగౌరారం విశాలభారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ & ఐటీ పురపాలక శాఖ మంత్రి తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ ఆదేశాలతో మంత్రి కేటీఆర్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా బిఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మండల బిఆర్ ఎస్ పార్టీ పక్షాన కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు తాళ్లూరి మురళి, చామల మహేందర్ రెడ్డి శేఖర్ బాబు ,బట్ట వీరబాబు,గుండా శ్రీను, చంద్రమౌళి ,బందెల ఉదయ్ మామిడి రమేష్ ,కప్పల సత్యనారాయణ,బండమీది రమేష్ ,నాగరాజు, మామిడి రమేష్, ఇంద్రకంటి సురేష్, మాగి రవి,ఈర్ల కిరణ్, మనోజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , సర్పంచులు,ఉపసర్పంచ్లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, BRSV, BRSY మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేద,వృద్ధ పురోహితులకు అండగా ఉంటాం

**తెలుగు పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ.**

**హైదరాబాద్,విశాల భారతి:** రెండు తెలుగు రాష్ట్రాల్లో పేద వృద్ధ పురోహితులకు అండగా ఉంటామని తెలుగు పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ ఏపీ అధ్యక్షులు ఎండి రామకృష్ణ, ఉపాధ్యక్షులు దేవుల పల్లి కామేశ్వర శర్మ అన్నారు. ఈ మేరకు వెల్ఫేర్ సొసైటీ మొదటి కార్యవర్గ సమావేశం తిరుపతిలో జరిగింది. ఈ సమావేశానికి రెండు రాష్ట్రాలకు సంబంధించిన కార్యవర్గ ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం ఎండి రామకృష్ణ, డి కామేశ్వర రావు, తెలంగాణ పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చల్ల ఆంజనేయ శర్మ మాట్లాడుతూ తెలుగు పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సొసైటీలో సభ్యత్వం పొందిన సభ్యులకు పలు రకాల సేవలతో పాటు నెలకు 2000 ఇస్తున్నామని తెలిపారు. బ్రాహ్మణ పురోహితులకు చెందిన వారసులు పెళ్లి చేసుకుంటే పదివేల తో పాటు మంగళసూత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. వృద్ధ పురోహితులకు వారి కోరిక మేరకు కాశీ యాత్ర కు తీసుకెళ్తామన్నారు. సొసైటీలో 600 పైగా సభ్యులు ఉన్నారని ఇంకా చేరడానికి పురోహితులు ముందుకు వస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా సభ్యులకు 18 సంవత్సరాల నుంచి 60 లోపు ఉన్నవారికి జీవిత బీమా సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ సొసైటీ నిడదవోలు సిటీ ప్రెసిడెంట్ కెవిఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, మురళి, హేమలత, సుధాకర్, చక్రవర్తి, సీతాపతి, అనిల్ కుమార్, గణపతి, వేణుగోపాల్, రాంబాబు, శాస్త్రి, కొత్తపేటకు చెందిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## రవి ఆకుపై కేటీఆర్ చిత్రపటం

**నారాయణఖేడ్ విశాలభారతి:** నారాయణఖేడ్ చెందిన గుండు శివకుమార్ తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల, మరియు ఐ. టి. శాఖామంత్రి వర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కు వినూత్నంగా రవి ఆకు పై చిత్రపటాన్ని వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాడు.



## గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదే నరసయ్య**

**మోతె, విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బాదే నరసయ్య అన్నారు. సోమవారం మోతె మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గత 19 రోజులుగా నిరసన దీక్ష కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 19 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల మనికడకే నష్టం కలిగించే విధంగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రమాదం వల్ల చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుడికి పది లక్షల రూపాయలు ఎక్స్‌సియా చెల్లించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఈ ఎఫ్,పి ఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేసే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతుఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కస్ యూనియన్ మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, నాయకులు జలగం తిరుపతయ్య, పరశురాములు, పొడపంగి లక్ష్మీనారాయణ, వెంకటేష్ వీరయ్య పాల్గొన్నారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కుర్ర గోపి యాదవ్

**- ఎన్నిక నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**



**గరిడేపల్లివిశాలభారతి:** ఉత్కంఠ భరితంగా సాగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో మున్న మధు యాదవ్ పై 24 ఓట్లతో ఘనవిజయం సాధించి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గరిడేపల్లి మండలంలోని వెంకటరాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి యాదవ్ కు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఎన్నిక నియామక పత్రాన్ని అందజేసి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందుకు కుర్ర గోపి యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కుర్ర గోపి యాదవ్ మాట్లాడుతూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సూర్యాపేట జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించి అద్భుతమైన మెజారిటీని అందించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మీరు నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారి ఆదేశాను సారం జిల్లాలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు త్వరలోనే రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తో చర్చించి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడంతోపాటు జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు యూత్ కాంగ్రెస్ సంఘీభావం

**యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మమతా నాగిరెడ్డి**

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 19 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మమతా నాగిరెడ్డి సంఘీభావం ప్రకటించారు .ఈ సందర్భంగా మమతా నాగిరెడ్డి మాట్లాడుతూ గత 19 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా బి ఆర్ ఎస్ ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డ ట్టుగా ఉందన్నారు.పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందితో వెట్టి చాకిరీ చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు అయిన గ్రామపంచాయతీ కార్మికులకు 19500 వేల జీతం ఇస్తూ వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టివర్సస్ వర్కర్స్ అనే పదాన్ని తొలగించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రామపంచాయతీ లకు వ్యతిరేకంగా ఉన్న 50 జీవో ను ఎత్తివేయాలని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయకుంటే తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల ఉత్సవాలు

**తార్నాక, విశాల భారతి:** ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాలు తార్నాకలో ఘనంగా జరిగాయి.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకర్ నివాసం వద్ద జరిగిన బోనాల ఉత్సవాల్లో బిఆర్ఎస్ యువ నాయకులు తీగుళ్ల త్రినేత్ర గౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మధుకర్ దంపతులు శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం త్రినేత్ర గౌడ్ మాట్లాడుతూ రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూరెల్లి నాగరాజు గౌడ్, జింకల మల్లేష్, వంజరి వెంకటేష్, యాదగిరి, శివ పాల్గొన్నారు.

## కుకీ తెగ ప్రజలపై దాడులు ఆపాలి

**మోతె మండల గిరిజన శక్తి అధ్యక్షులు గుగులోతు సురేష్ నాయక్**



**మోతె, విశాలభారతి:** ఈ దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో , గిరిజనులకు గిరిజనులకు భద్రత లేదని వారిని మానసికంగా, భౌతికంగా దాడులు చేస్తున్నారని మోతె మండల గిరిజన శక్తి అధ్యక్షులు గుగులోతు సురేష్‌నాయక్ అన్నారు. మణిపూర్ లో జరిగిన అమానుషమైన సంఘటనతో భారతదేశం ఉలిక్కిపడిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ గణతంత్ర పరిపాలనలో ఉన్నామా లేక మనుధర్మ శాస్త్రం పరిపాలనలో ఉన్నామానే అనుమానం కల్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్దానాలు మైతి. కుకీ తెగల మధ్య అగ్గిరాజేసి అందమైన భూమిని రావణ కాష్టంగా మార్చాయన్నారు.వందలాది మంది చనిపోవదం, వేలాది మంది నిరాశ్రయులు కావడం రెండున్నర నెలలుగా జరుగుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

# యువ నాయకత్వాన్ని కోరుకుంటున్న నియోజకవర్గ ప్రజలు




- **బహుజన బిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి**
- **డాక్టర్ అంజి యాదవ్.**

**నడిగూడెం, విశాలభారతి:** కోదాడ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు యువ నాయకత్వాన్ని కోరుకుంటుందని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. సోమవారం 8వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా మండలం పరిధిలోని వల్లపురం సిరిపురం నారాయణపురం కాగిత రామచంద్రపురం కరివిరాల గ్రామాలలో డాక్టర్ అంజి యాదవ్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం లో ఇప్పటివరకు పాలించిన ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. నియోజకవర్గం లో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతర నాయకత్వం అవసరమని గ్రామాలలో యువకులు,వృద్ధులు, మహిళలు అన్ని కులాల ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఇంకా నడిగూడెం మండలంలో గల గ్రామాలలో రోడ్లమీదకు డ్రైనేజ్ వాటర్ వచ్చి చుట్టుపక్కల ప్రజలకు దుర్గన్న వెదజల్లుతున్న అధికారులు నిమ్మకు నీరు ఎట్టినట్లు వివరిస్తున్నారని అన్నారు. నారాయణపురం గ్రామంలో ప్రధాన రహదారి కిలోమీటర్ రోడ్డుని పూర్తి చేయకుండా గత ఐదు సంవత్సరాల నుండి మధ్యలోనే వదిలేయడం వలన గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతూ ఆ గుంటలలో కింద పడి కాళ్లు చేతులు విరిగిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయని ప్రజలు నా దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. మండలంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చూస్తానని అన్నారు. రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్,వెంకటేష్‌బాబు ,నవీన్,కతిమాల వెంకన్న, మాలోవత్ బాలు,బండి గోపి,జగ్య, బాణావత్ రాజా,సాయి,సంతోష్ ,గోపి ,సునీత,రమణి,నవీన్,అభినవ్,పవన్,నందు,చంటి పాల్గొన్నారు.




# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**అడ్డగూడూరు విశాలభారతి:** అడ్డగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు అడ్డగూడూరు మండలానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు మండల యువ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రతాప్ రెడ్డి అభిమానుల తిరుమల దర్శనం

**షాద్ నగర్, విశాలభారతి:** షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా తిరుమలలో ప్రత్యేక దర్శనం చేసుకుని ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు నాగరాజు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో షాద్ నగర్ నియోజక వర్గంలో ప్రతాప్ రెడ్డికి పార్టీ టికెట్ రావాలని ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రార్థించినట్టు పేర్కొన్నారు.తిరుమల దర్శించుకున్న వారిలో నాగరాజు, ప్రవీణ్ యాదవ్, సరికొండ రమేష్, మహేష్‌గౌడ్, నవిన్, రాజు ముదిరాజ్ ఉన్నారు.



# భారతదేశ ఐటీకి స్ఫూర్తి మన తెలంగాణకు ఘనకీర్తి కేటీఆర్

కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి

**షాద్ నగర్ విశాలభారతి:** భారతదేశ ఐటీకి స్ఫూర్తి.. తెలంగాణకు ఘనకీర్తి, ప్రపంచ ఐటీ రంగంలో తెలంగాణను మేటిగా తీర్చిదిద్ది బంగారు తెలంగాణ భవిష్యత్తుకు బాటలు వేస్తూ భరోసా అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గొప్ప నాయకుడని షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో కేటీఆర్ జన్మదినోత్సవాన్ని దివ్యాంగుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కేశంపేట మండలంలోని దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గిఫ్ట్ ఏ స్మైల్లో భాగంగా మండల పరిధిలో ఉన్న సుమారు ఆరు వందల మంది దివ్యాంగులకు (టిఎస్ఆర్టిసి) ఉచిత బస్సు పాసులను ఈ సంవత్సరానికి గాను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.లక్ష్మీనారాయణ, కె .నర్సింలు, ఫకీరయ్య గౌడ్, లక్ష్మయ్య, యాదయ్య, చెన్నయ్య, జనార్దన్ గౌడ్, అబ్బి శ్రీను, జహంగీర్, భీమయ్య, కటిక రాజు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**మునగాల, విశాలభారతి:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 19 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు కామల నవీన్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కామల నవీన్ మాట్లాడుతూ 19 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం చీమకుట్టినట్లు కూడా లేదని అన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందితో వెట్టి చాకిరీ చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు అయిన గ్రామపంచాయతీ కార్మికులకు 19500 వేల జీతం ఇస్తూ వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీవర్స్ వర్కర్స్ విధానంను తొలగించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. బి స్వరాజ్యం, బండారి గురువమ్మ, మామిడి ఎంకన్న, బజారు సైదమ్మ, రేణుక, ఎల్లమ్మ, రాజు, సైదులు, ముత్తయ్య, బిక్షం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన మిత్రబృందం

**మునగాల, విశాలభారతి:** మునగాల మండల కేంద్రానికి చెందిన లంజపల్లి మధు కుమారుడైన ఉదయ్ కిరణ్ అనారోగ్యానికి గురై ఆకస్మిక మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న మధు క్లాస్మేట్స్ వారి కుటుంబానికి 18500/ రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం నాడు అందజేశారు. తండ్రి చనిపోయిన పట్టుదలతో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న ఉదయ్ కిరణ్ అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై మృత్యువాత పడటం ఆ కుటుంబానికి తీరనిలోటని మిత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబంలో తండ్రి చనిపోయి తీరని బాధలో ఉన్న ఆ కుటుంబంలో చేతికి ఎదిగిన కొడుకు ఆకస్మాత్తుగా మృతి చెందటం బాధాకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాటి శ్రీనివాస్, శెట్టి గిరి, బోనాల వెంకన్న, రుద్ర నాగేశ్వరావు, ఎల్ పి రామయ్య, సిహెచ్ ముత్తయ్య, నెమ్మది నాగేశ్వర రావు, బండారు నారాయణ, చిల్లంచర్ల నాగరాజు, వెంకటేశ్వర్లు, మాధవరావు, జహంగీర్, జీడిమెట్ల కళ్యాణి, శ్రీజిత్, ఫణి రాజశేఖర్ పాల్గొన్నారు.



# బీసీ బంధు ప్రకటించాలి

- **బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు**

**కోదాడ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు బీసీ బంధు ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిలుకూరు మండలం కొండాపురం గ్రామంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భాష్యం వంశి యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీసీ సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బీసీలు ఎంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో బీసీ బిడ్డలైన కాసోజు శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కృష్ణయ్య, సిరిపురం యాదయ్య తదితరులు తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసుకున్నారని వారి త్యాగాలను గుర్తించైనా బిసి కులాలకు బీసీ బంధు తక్షణం ప్రకటించాలని లేకపోతే మెజార్టీ కులాలైన బీసీల ఆగ్రహానికి ప్రభుత్వం గురి అవుతుందని అన్నారు అలాగే బీసీ కుల వృత్తుదారులందరికీ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, మైనార్టీ నాయకులు ఇమ్రాన్ భాష, రాజుల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# మైండ్ గేమ్ సినిమా పోస్టర్ రిలీజ్

**హైదరాబాద్,విశాల భారతి:** శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జి.ఎస్.టి.అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ ఉషా కిరణ్ చేతుల మీదుగా "మైండ్ గేమ్" చిత్రం పోస్టర్ రిలీజ్ జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామరాజు మాట్లాడుతూ ఎమ్.వి.మూవీ మేకర్స్ నుండి మొదటి సినిమాగా 'మైండ్ గేమ్' అనే మూవీ రాబోతుందని తెలిపారు. ఈసినిమా అన్ని వర్గాల ఆడియన్స్ కి నచ్చే విదంగా తీర్చిద్దారని చెప్పారు. ఆడియన్స్ సినిమాను ఆదరించాలని,ఈ సినిమాని ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్మించారని నిర్మాత మురళీ, లక్ష్మి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొడ్యూసర్ మురళి, లక్ష్మి, డైరెక్టర్ కిషోర్ శ్రీకృష్ణ, హీరో హీరోయిన్స్ శ్రీరామ్, విజయలక్ష్మి, సినీమాటోగ్రాఫర్ బాలు, మ్యూజిక్ డైరెక్టర్ మహేష్, ఎడిటింగ్ లైట్ లైన్ స్టూడియోస్, డాన్స్ రామారావు, రచయిత మురళీమోహన్ రాజు,ఫకీర్ రాజు, నెల్లూరు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్స్ నియమించాలి

**నడిగూడెం, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గెస్ట్ లెక్చరర్స్ ను తొలిగించడంతో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ఎమ్ఎల్ టి, ఎంపీహెచ్ డబ్ల్యూ విద్యార్థుల చదువు ప్రశ్నార్థకంగా మారింది. కళాశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న నేటి వరకు ప్రభుత్వం లెక్చరర్స్ ను నియమించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ నడిగూడెం మండల కేంద్రం లోని ప్రభుత్వ కళాశాల ఎదుట విద్యార్థులు బైటాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... కళాశాల లు ప్రారంభమైన ఇంత వరకు ప్రభుత్వం ఎందుకు లెక్చరర్స్ ను నియమించడం లేదని ప్రశ్నించ్చారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా తక్షణమే లెక్చరర్స్ ను నియమించాలని, డిమాండ్ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కు వినతి పత్రం అందించారు. విద్యార్థుల ధర్నా కార్యక్రమం కు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ టీడీపీ మండల నాయకులు థామస్ లు సంఘీభావం తెలిపారు.



# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

**మఠంపల్లి, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది 19వ రోజు సమ్మెలో భాగంగా సీఐటీయూ మధ్యాహ్నం భోజన మండల కార్యదర్శి ఎర్రమళ్ళ శాంతకుమారి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చెయ్యాలి కనీస వేతనాలు ప్రభుత్వం ఇచ్చే వరకు ఈ సమ్మె కొనసాగిస్తాం దీనిని మునుముందు ఉదృతం చెయ్యటానికి వెనక్కి తగ్గబోమని చెబుతూ మఠంపల్లి మండలం లోని 29 గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెలో భాగంగా పనులు పూర్తిగా నిలిపి వేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా, ఇంటి రవి, మోతిలాల్, మైసయ్య,నరసింహారెడ్డి, రూపావత్ బిక్షంనాయక్, పాండు నాయక్, కోటేశ్వరి,విజయ, విజయలక్ష్మి ,విమల పాల్గొన్నారు.



# పూర్తిగా శిథిలమైన ఇటుకుల పహాడ్ రోడ్డును బాగుచేయాలి

మమతా నాగిరెడ్డి

**శాలిగౌరారం, విశాలభారతి:** ఐదు సంవత్సరాల క్రితం పూర్తిగా శిథిలావస్థకు చేరిన మాదారం నుంచి ఇటుకులపహాడ్ వరకు ఉన్న పంచాయత్ రాజ్ బి.టి రోడ్డు మరమ్మత్తులు చేయడంలో పాలకులు,అధికారులు నిరక్ష్యం చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, భువనగిరి పార్లమెంటరీ ఎన్నికల ఇంచార్జ్ మమతా నాగిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆమె సోమవారం ఇటుకులపహాడ్ సర్పంచ్ అల్లి సైదులుతో కలిసి శిథిలమైన 4 కిలోమీటర్ల పొడవున్న మాదారం ఇటుకుల పహాడ్ రోడ్డును, గ్రామంలో ని వీధుల గుండా నడుచుకుంటూ వెళ్లి పరిశీంచారు. ఇసుక లారీలు విపరీతంగా వెళ్లడం వల్ల ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయం అయినా మరమ్మత్తులు లేక వాహనాలు వెళ్లలేక ప్రమాదాలు జరుగుతున్నాయాన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రొడ్డంతా బురదమయంగా ఉన్నా సంబంధిత ప్రజాప్రతినిధులు,పంచాయతీ రాజ్ విభాగం అధికారులు పట్టించుకొకపోవడం విచారకరమన్నారు. ప్రజల అవస్థలు గ్రహించి ఎప్పటికైనా అధికారులు స్పందించి నూతన రోడ్డును వేయాలన్నారు.. లేని పక్షంలో ఇటుకులపహాడ్ గ్రామస్థులచే శిథిలమై బురదగా ఉన్న రోడ్డు మీద నాట్లు వేయిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ అభివృద్ధికి హర్నిశలు కృషి చేస్తున్న కేటీఆర్

**టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్.**

**హైదరాబాద్-విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి మంత్రి కేటీఆర్ హర్నిశలు కృషి చేస్తున్నారని టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ అన్నారు. ఈ మేరకు సోమవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా ముజీబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో రోగులు రోగి సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్టేట్ టిబి సెంటర్ ఆవరణలో ఉద్యోగుల సమస్యలపై పరిష్కార సభలో ముజీబ్ పాల్గొని మాట్లాడారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో అయాచితం శ్రీధర్ సమక్షంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని 200 మంది విద్యార్థులకు రెయిన్ కోట్స్ పంపిణీ చేసి మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలన్నీ అతి త్వరలో పరిష్కరించబడతాయని కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును కోరినట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఐటీ రంగం స్పీడుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఐటి రంగానికి కేటీఆర్ ఒక ఐకాన్ గా నిలిచారని, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, ఒరాకిల్ వంటి కంపెనీలు తెలంగాణకు తెచ్చి లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని




చెప్పారు. విశ్వ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ జంట నగరాలను తీర్చి దిద్దడం తోపాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విక్రమ్ కుమార్, బాలరాజు, రాజ్ కుమార్, కుర్రాడు శ్రీనివాస్,ఉమార్ ఖాన్, శంకర్, వైదిక్ శాస్త్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా ఆదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ పాటిల్ హేమంత కేశవ్**

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 59 దరఖాస్తులను జిల్లా ఆదనపు కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు ఆదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా ఆదనపు కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ ఏ వెంకట్ రెడ్డి జెడ్పీ సీఈవో సురేష్ కుమార్ అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**వద్త్య దేవేందర్ నాయక్**

**దేవరకొండవిశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చందంపేట మండలం పోలేపల్లి స్టేజ్ వద్ద యువజన నాయకులు నాగిళ్ల మహేష్, చింతబాయి సర్పంచ్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వద్త్య దేవేందర్ నాయక్ ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ యంపీపి జాను యాదవ్ లతో కలిసి హాజరై కేక్ కత్తిరించి అందరికీ పంచుతూ కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దేవేందర్ నాయక్ మాట్లాడుతూ కేటీఆర్ గొప్ప దార్శనికుడని, ఆయన కృషి వల్ల హైదరాబాద్ శక్తివంతమైన స్టార్టప్ కేంద్రంగా అవతరించిందని అన్నారు. దీనితో గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించి అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టించడంలో ఆయన పాత్ర గొప్పదని అన్నారు. తెలంగాణలో వ్యవస్థాపకత మైన సాంకేతిక పురోగతిని ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. స్థిరమైన పట్టణాభివృద్ధికి ఆయన చేసిన ప్రయత్నాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ భవిష్యత్తు కేటీఆర్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పందిరి వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి పందిరి, మాజీ ఎంపిటిసి కుమార్, శోభన్ నాయక్, మున్న, నాగి,అంజయ్య నాయక్, శ్రావణ్, గిరి, సురేష్ తదితరుల పాల్గొన్నారు.




# మంచి మనసున్న నేత కల్వకుంట్ల తారక రాముడు

- ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు
- మంత్రి జన్మదినం సందర్భంగా మొక్కల పంపిణీ
- సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పేరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట పట్టణంలోని 19 వ వార్డులో సోమవారం సూర్యాపేట పురపాలక సంఘం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సహాయ సహకారాలతో స్థానిక కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటి కేక్ కట్ చేసి వార్డు ప్రజలకు మొక్కలు పంపిణీ చేసిన సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్. ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ పట్టణ మరియు సూర్యాపేట పురపాలక సంఘం పక్షాన బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రామాంజుల రెడ్డి ,కో ఆప్షన్ మేంబర్స్ వెంపటి సురేష్, స్వరూప రాణి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్,పూర్ణ శశికాంత్,ఈ ఈ జీడికే ప్రసాద్,ఏఈ సత్య రావు, ఆర్ ఐ శివరాంరెడ్డి, ఎస్సై సారగండ్ల శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు గౌస్,ప్రసాద్, ఎఫ్ ఆర్ ఓ వసుంధర, జవాన్ వెంకన్న, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్**

**గరిడేపల్లి, విశాలభారతి:** గ్రామాల అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీ ఆవాస గ్రామం అయిన సుభాష్ నగర్ లో జెడ్పీటీసీ నిధుల నుండి విడుదల అయిన 3లక్షల డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అనేదాన్ని నిజం చేస్తూ సీఎం కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుగూలోతు కృష్ణనాయక్ ,మాజీ జెడ్పీటీసీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్,గ్రామ సర్పంచ్ చిలక కాశయ్య,యంపిటిసి కడప ఇసాక్, యంపిడివో వనజ, గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా నాగయ్య, గ్రామ నాయకులు రేవూరి వీరస్వామి,యడవల్లి ఉపేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వరరావు, నంద్యాల సత్యనారాయణ రెడ్డి, గ్రామ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం కోసం విద్యార్థులు మొక్కలు నాటాలి

- మంత్రి వి శ్రీనివాస్ గౌడ్
- డిపిఎస్ లో జోరుగా హరితహారం



**సికింద్రాబాద్, విశాలభారతి:** పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతు సహకారం గా విద్యార్థులు మొక్కలు నాటాలని మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించడంలో మహేంద్ర హిల్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చేస్తున్న కృషి అద్భుతమన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటాలనే నినాదంతో మహేంద్ర హిల్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో సోమవారం మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమురయ్య, సి ఓ ఓ మల్కా యశస్వి, సలేహా అప్రోస్ తో కలిసి మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి భూమిని కాపాడాలని విద్యార్థులు సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అంతే కాకుండా విద్యార్థులు సిబ్బంది ఇంటి వద్ద కూడా మొక్కలు నాటడానికి ఒక్కొక్కరికి మొక్కలు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నందిత సుంకర, వైస్ ప్రిన్సిపల్ సుధా, అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**మద్దిరాల, విశాలభారతి:** మండలం పరిధిలోని చిన్ననేమిల గ్రామ ఆవాస గుట్ట కాడి తండలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శివుడు సురేష్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ₹1,00,116/ (ఒక లక్ష నూట పదహారు) రూపాయలను గుడి పెద్దలకు అందజేన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం వల్ల గ్రామ ప్రజలకు మంచి జరగాలని ఆశించారు. శ్రీ శివుడు సురేష్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి అడిగిన వెంటనే విరాళం అందజేసిన ఆరోగ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్ రాజ్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# డంపింగ్ యార్డ్ ను తొలగించాలి

**కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్ రెడ్డి**

**గండిపేట్ విశాలభారతి:** డంపింగ్ యార్డ్ తొలగించాలని ఐదవ వార్డ్ కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని 5వ వార్డులో ఉన్న డంపింగ్ యార్డు స్థానికుల పాలిట శాపంగా మారింది. దీంతో కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ షాపూరం శ్రీనాథ్ రెడ్డి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...30 కాలనీలకు చెందిన చెత్తను ఇక్కడ వేసి వెళ్తుండడం, సకాలంలో లిఫ్ట్ చేయకపోవడంతో దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయని అన్నారు. చికెన్, మటన్ సెంటర్ల నుంచి తెచ్చిన వ్యర్థాలు, ఆవులు, గేదెలు, కుక్కలు, పిల్లులు శవాలన్నింటిని తీసుకు వచ్చి ఇక్కడ వేస్తుండడంతో అవి కుళ్లి దుర్వాసనను వెదజల్లుతున్నాయి. గత వారం నుంచి కురుస్తున్న వర్షాల వలన చెత్త అంతా కుళ్లి భరించలేని వాసన వస్తుండడంతో పక్కనే ఉన్న కాలనీల ప్రజలు ఇళ్లల్లో ఉండలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈగలు, దోమలు మా ఇళ్లపై దాడి చేస్తున్నాయని పేర్కొంటు దుర్వాసన, పొగ దోమలతో అవస్థలు పడుతున్నారు. దోమల కాటు వలన మా శరీరలన్నీ తూట్లు పడుతున్నాయని, ఉన్నారని వాపోయారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, బోధకాలు, వంటి వ్యాధులు దోమల కాటు వలన వస్తాయని అన్నారు.



# కోదాడలో ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కోదాడ, విశాలభారతి:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రాజకీయాల్లో ఓ కొత్త విధానంతో, యూత్ ఐకాన్ గా అందరినీ ఆకర్షిస్తు, రాష్ట్ర ప్రగతికి తన వంతు కృషి చేస్తున్న కార్యదీక్షా దక్షుడని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ లో కెటిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కిట్స్ కాలేజ్ విద్యార్థులు, CPSK స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, బ్రెడ్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కెటిఆర్ మంత్రిగా, తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడుగా సేవలందిస్తూ, చిరకాలం ప్రజా జీవితంలో సేవ చేయాలని ఆకాంక్షిస్తూ, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఇప్పుడు రాజకీయాల్లోకి రావాలనుకునే యూత్ కి కెటిఆర్ ఐకాన్ గా మారారన్నారు. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా తనదైన శైలిలో కెటిఆర్ తన కార్యదీక్షాదక్షతను చాటుకుంటున్నారని కొనియాడారు. కెటిఆర్ రాజకీయ జీవితం సుదీర్ఘంగా సాగాలని, నిండూ నూరేళ్ళు ఆయన ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. మంత్రి కేటీఆర్ రాష్ట్రానికి అనేక పరిశ్రమలను తీసుకువస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా క్షేత్రంలో ఎన్నో పదోన్నతులు పొందుతూ సమాజానికి సేవలు చేయాలని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు చందనాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్య బాబు, టిఆర్ఎస్ నాయకులు నయీమ్, కుక్కడపు బాబు, పట్టణ కౌన్సిలర్లు ఒంటి పులి రమా శ్రీనివాస్, కోట మధుసూదన్, మేదర్ లలిత, మైస రమేష్, అపర్ణ వెంకట్, జ్యోతి శ్రీనివాస యాదవ్, గుండెల సూర్యనారాయణ, ఖాజా ఖదీర్, చింతల నగేశ్వరరావు, బి ఆర్ ఎస్ నాయకులు సంపేట ఉపేందర్, నేమ్మది దేవమని, సత్యవతి, గంధం పాండు, వీరాస్వామి, పోటు రంగారావు, బత్తుల ఉపేందర్, గంధం రాము, ఆలేటి సత్యనారాయణ, వేలాద్రి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడూ సం సిద్దంగా ఉంటా

**తోకల శ్రీనివాస్ రెడ్డి**

**విశాలభారతిగండిపేట్:** ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడూ సం సిద్దంగా ఉంటానని మైలర్ దేవ్ పల్లి కార్పొరేటర్,జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మైలర్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులలో భాగంగా పలు ప్రాంతాల్లో వినాయక్ నగర్ లో నెలకొన్న ప్రధానంగా సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్ పనులు, స్ట్రీట్ లైట్స్, ఆర్ జికె క్వాటర్స్ లో నూతన, బోర్ మరియు త్రాగు నీరు, ఆప్కో కాలనీ లో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను తదితర అన్ని మౌళిక సదుపాయాల కోసం మధుభన్ కాలనీ అభివృద్ధి పనులలో భాగంగా పార్క్ సుందరీకరణ పనులను డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్ రెడ్డి కాలనీ లలో విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి తోకలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయం లో త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రతి రోజు ప్రతి కాలనీ మరియు బస్తీ ల్లో పర్యటిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. డివిజన్ ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాల కల్పన కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకోని వస్తే ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడూ సం సిద్దంగా ఉంటానని కార్పొరేటర్ బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ నాగేందర్ గౌడ్, డిఈ శంకర్, ఎఈ బల్వాంత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, భాను, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మరియు ఎస్ బి అధికారులు జమీల్, సూపర్ వైజర్ వినయ్, లోక్ నాథ్, స్ట్రీట్ లైట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ మహేందర్, డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్, బుచ్చి రెడ్డి, ఎల్ విరెడ్డి, నర్సింగ్, ప్రదీప్, నవీన్, అంజమ్మ, సంగీత, టి.చిన్న, శ్రీకాంత్ రెడ్డి, రాకేష్, రాజేష్, మనోజ్, జనార్ధన్, శ్రీను నాయక్, బస్తీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## బాలీలో ఎంజాయ్ చేస్తున్న సమంత..


ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చిన హీరోయిన్ సమంత కొత్త లుక్ తో అభిమానులను ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం బాలీ పర్యటనలో సామ్ ఎంజాయ్ చేస్తోంది. బాలీ బీచ్ వద్ద ఉన్న వీడియోను సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసింది. షార్ట్ హెయిర్ తో చిరునవ్వులు చిందిస్తూ వీడియోలో ఆమె కనిపించింది. తన స్నేహితులతో కలిసి ఆమె బాలీకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఇటీవల ఆమె కోయంబత్తూరులోని సద్గురు జగ్గీ వాసుదేవ్ కు చెందిన ఈషా ఫౌండేషన్ లో కొంత సమయాన్ని గడిపిన సంగతి తెలిసిందే. అక్కడ ఆమె మెడిటేషన్ చేస్తున్న ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇక సినిమాల విషయానికి వస్తే... విజయ్ దేవరకొండతో కలిసి సమంత నటించిన 'ఖుషి' చిత్రం సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ తో కలిసి నటించిన 'సిటాడెల్' వెబ్ సిరీస్ కూడా విడుదల కాబోతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టులను ఆమె ఒప్పుకోలేదు. ముందుగా ఒప్పుకున్న ప్రాజెక్టులకు సంబంధించిన అడ్వాన్స్ ను కూడా నిర్మాతలకు వెనక్కి తిరిగి ఇచ్చేసింది.

## 28న `ఖుషి` టైటిల్ సాంగ్

డాషింగ్ హీరో ది విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న పాన్ ఇండియన్ చిత్రం ఖుషి. శివ నిర్వాణ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. సెప్టెంబర్ 1న ఈ చిత్రం విడుదల కాబోతోంది. రీసెంట్ గానే మేకర్లు షూటింగ్ పూర్తి చేసి.. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఖుషి చిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన నా రోజా నువ్వే, ఆరాధ్య పాటలు సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్లుగా నిలిచాయి. ఇప్పటికీ యూట్యూబ్ షార్ట్స్, ఇన్ స్టాగ్రాం రీల్స్‌లో ట్రెండ్ అవుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఖుషి నుంచి మూడో పాట రానుంది. ఖుషి అంటూ సాగే ఈ పాటను జూలై 28న రిలీజ్ చేయతోన్నారు. ఈ టైటిల్ సాంగ్ అప్డేట్ ఇస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రేమలో మునిగినట్టు.. అలా గాల్లో తేలిపోతోన్న విజయ్ దేవరకొండ పోస్టర్ ఎంతో కూల్‌గా ఉంది. ఇక ఖుషి టైటిల్ సాంగ్ కోసం శ్రోతలు ఎంతగానో ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. జూలై 28న ఖుషి టైటిల్ సాంగ్ మరోసారి సోషల్ మీడియాను షేక్ చేయనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 1న తెలుగుతో పాటు తమిళ్, మళయాల, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతోన్నారు.



## వావ్ అనిపించనున్న `జవాన్`



బాలీవుడ్ బాద్ షా షారూఖ్ ఖాన్ లేటెస్ట్ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ `జవాన్`. ఈసినిమాలో ఆయన చేసిన ఫైట్స్ ఫ్యాన్స్, ప్రేక్షకులను కట్టిపడేయటం ఖాయం. ఆయన తనదైన నటనతో ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేయనున్నారు. ఈ యాక్షన్ సన్నివేశాలను రేపు భారీ స్క్రీన్‌పై చూసినప్పుడు ప్రేక్షకులకు ఓ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ రావటం పక్కా. హాలీవుడ్‌లో ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, కెప్టెన్ అమెరికా వంటి టాప్ మోస్ట్ యాక్షన్ మూవీస్‌కి యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేసిన ప్రముఖ యాక్షన్ డైరెక్టర్ స్పిరో రజటోస్.. `జవాన్` సినిమాకు యాక్షన్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేశారు. ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, కెప్టెన్ అమెరికా, వెనోమ్, స్టార్ ట్రెక్, టీనేజ్ ముటంట్ నింజా టర్టల్స్ వంటి సినిమాలకు పనిచేసిన అపారమైన అనుభవంతో స్పిరో రజటోస్ జవాన్ సినిమాకు కళ్లు చెదిరే, వావ్ అని ఆశ్చర్యపోయేలా యాక్షన్ సన్నివేశాలను డైరెక్ట్ చేశారు. మల్టీ టాలెంటెడ్ స్టంట్ మ్యాన్, స్టంట్ కో ఆర్డినేటర్, డైరెక్టర్‌గా పేరున్న స్పిరో రజటోస్ హాలీవుడ్‌లో తనదైన ముద్ర వేశారు. ఆయన యాక్షన్ సన్నివేశాలకు బెస్ట్ స్టంట్ కో ఆర్డినేటర్‌గా టారస్ అవార్డుతో పాటు 2004లో విడుదలైన బ్యాడ్ బాయ్స్ IIకి మూడు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఆయన అనుభవం, క్రియేటివిటీతో `జవాన్` సినిమాను నెక్స్ట్ రేంజ్‌లో చూడొచ్చనటంలో సందేహం లేదు. ఈ చిత్రంలో ఫైట్స్ అద్భుతంగా వావ్ అనిపించేలా ఉండబోతున్నాయి.

## సూపర్ స్టార్ సరసన దీపికపదుకొణే!

సూపర్ స్టార్ రజనీకాంత్ 170వ సినిమా లాక్ అయిన సంగతి తెలిసిందే. 'జైభీమ్' దర్శకుడు టి.జె.జ్ఞాన్ వేల్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే 'జైలర్' షూటింగ్ పూర్తిచేసిన రజనీ త్వరలోనే ఈ సినిమా షూట్ లో పాల్గొంటారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి తుది దశ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు ఓ కొలిక్కి రావడంతో హీరోయిన్ ఎంపికపై కొన్ని రోజులుగా తర్జన భర్జన నడుస్తోంది. హీరోయిన్ గా ఎవర్ని ఎంపిక చేయాలి? అన్న అంశంపై రకరకాల డిబేట్లు నడుస్తున్నాయి. పాన్ ఇండియా అప్పీల్ ఉన్న హీరోయిన్ తీసుకోవాలా? అన్న దానిపై చిత్ర యూనిట్ ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. రజనీకి జోడీగా దీపికా పదుకొణే అయితే బాగుంటుందని భావిస్తున్నట్లు లీకులందాయి. హీరోయిన్ పాత్ర కూడా సందేశాత్మకం గా ఉంటుందిట. ఆ పాత్రకు బాగా పాపులర్ అయిన నటి అయితే ఆ రోల్ జనాల్లోకి బలంగా వెళ్తుందని భావించి దీపికని లైన్ లోకి తెస్తున్నట్లు ప్రచారం తెరపైకి వచ్చింది.సినిమా కి దీపిక పెద్ద అస్సెట్ అవుతుంది. ఇప్పటికే రజనీకాంత్ సరసన ఐశ్వర్యారాయ్ నటించింది. ఆ తర్వాత ఆమె రేంజ్ ఉన్న హీరోయిన్ ఎవరూ రజనీతో పనిచేయలేదు. ఇప్పుడు దీపికా పదుకొణే ఎంట్రీ షురూ అయితే ఆ కోవలోకి దీపిక వచ్చేస్తుంది. ప్రస్తుతం దీపికా పదుకొణే సౌత్ సినిమాలపై కూడా సీరియస్ గా దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. తెలుగులో ప్రభాస్ సరసన పాన్ ఇండియా చిత్రం 'ప్రాజెక్ట్ -కె'లో నటిస్తోంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన సినిమా కావడంతో ఈ సినిమా కోసం దీపిక చాలా రోజులు కాల్షీట్లు కేటాయించింది. అలాగే అట్లీ దర్శకత్వం వహిస్తోన్న బాలీవుడ్ సినిమా 'జవాన్' లోనూ అతిథి పాత్ర పోషిస్తుంది. ఇందులో హీరోయిన్ గా నయనతార నటిస్తున్న షారుక్ తో ఉన్న బాండింగ్ కారణంగా దీపిక చిన్న రోల్ చేయడానికి అంగీకరించింది. ఇలా దీపిక కొన్ని నెలలుగా సౌత్ సినిమాల్లో హాట్ టాపిక్ గా మారింది. తాజాగా తలైవార్ 170 లోనూ లాక్ అయితే పదుకొణే పేరు మరింత మారుమ్రోగిపోతుంది.





## ఆగస్ట్ 4న 'ఎల్‌జీఎం'

ప్రేమించిన అబ్బాయిని పెళ్లి చేసుకుని అత్తారింటిలోకి అడుగు పెట్టాల్సిన అమ్మాయి అత్తగారితో కలిసి ఉండలేనని, వేరు కాపురం పెడతామని పెళ్లికి ముందే ఆ కాబోయే వరుడితో అంటే.. తనకు కాబోయే అత్త ఎలాంటిదో తెలుసుకోవాలంటే ఆమెతో ఓ వారం ట్రిప్ వెళతానని అమ్మాయి చేసుకోబోయే అబ్బాయితో అంటే.. ఓ వైపు తల్లి.. మరో వైపు కాబోయే భార్య మధ్య ఆ కుర్రాడు ఎలా ఇబ్బంది పడ్డాడనే కథాంశంతో రూపొందిన లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఎల్‌జీఎం' (LGM Lets Get Married). ఇండియన్ లెజెండ్రీ క్రికెటర్ ఎం.ఎస్.ధోని 'ఎల్‌జీఎం' (LGM Lets Get Married)తో చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. ఇందులో హరీష్ కళ్యాణ్, ఇవానా, నదియా, యోగిబాబు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాను ధోని ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లిమిటెడ్ బ్యానర్‌పై సాక్షి ధోని, వికాస్ హస్జా నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 4న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో జె.పి.ఆర్.ఫిల్మ్స్, త్రిపుర ప్రొడక్షన్స్ బ్యానర్స్ విడుదల చేస్తున్నాయి. ఈ సినిమా రిలీజ్ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో.. నిర్మాత సాక్షి ధోని, హీరో హరీస్ కళ్యాణ్, హీరోయిన్ ఇవానా, నదియా, త్రిపుర ప్రొడక్షన్స్ త్రిపుర పసుపులేటి తదితరులు పాల్గొన్నారు. నిట్రో స్టార్ సుధీర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా... త్రిపుర ప్రొడక్షన్స్ త్రిపుర పసుపులేటి మాట్లాడుతూ ``చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టటం ఇదే తొలిసారి. మా ఎంటైర్ టీమ్‌కి ఆల్ ది బెస్ట్`` అన్నారు. సాక్షి ధోని మాట్లాడుతూ ``సాధారణంగా మావారు ధోని.. ఎప్పుడూ సర్‌ప్రైజ్‌లిస్తుంటారు. ఆయన్నుంచి వచ్చిన మరో సర్ప్రైజ్ ఇది. సాధారణంగా క్రికెట్ అంటే ఎంటర్‌టైన్‌మెంట్. కానీ, మా వారికి అది ప్రొఫెషన్. క్రికెట్ ఎలాగో సినిమా కూడా ఎంటర్‌టైన్మెంట్ కాబట్టి సినీ పరిశ్రమలోకి వచ్చాం. ఇద్దరం చాలా సినిమాలు చూస్తాం. 'ఎల్‌జీఎం' సినిమాను తమిళంలో చేసినా, తెలుగులో ధోనికి భారీ సంఖ్యలో అభిమానులున్నారు. అందువల్ల తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నాం. తెలుగు సినిమాలను హిందీలోకి అనువాదం చేసి యూ ట్యూబ్‌లో రిలీజ్ చేసేవాళ్లు నేను వాటిని చూసేదాన్ని. ముఖ్యంగా నేను అల్లు అర్జున్ సినిమాలన్నింటినీ చూశాను. నేను తనకు పెద్ద అభిమానిని. నేను స్టోరీ డిస్కషన్‌లో డైరెక్టర్‌తో మాట్లాడేదాన్ని. మన లైఫ్‌లో రిలేషన్ షిప్స్ గురించి చెప్పే సినిమా ఇది. ఓ ఇండిపెండెంట్ అమ్మాయి పెళ్లి చేసుకోవాలనుకున్నప్పుడు తన మనసులో ఎలా ఫీల్ అవుతుంటుంది. దానికి ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుందనే పాయింట్‌తో 'ఎల్‌జీఎం' సినిమాను తెరకెక్కించాం. ఆగస్ట్ 4ప మూవీ రిలీజ్ అవుతుంది`` అన్నారు. నిట్రో స్టార్ సుధీర్ బాబు మాట్లాడుతూ ``'ఎల్‌జీఎం' (LGM Lets Get Married) ట్రైలర్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా, ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. క్రికెట్ ప్రపంచంలో ధోనిగారు ఓ లెజెండ్. ఆయనొక సొంత బ్యానర్ స్టార్ట్ చేసి సినిమా చేయటం చూసి థ్రిల్ అయ్యాను. క్రికెట్‌లో ఆయనెలాంటి విజయాలను సాధించారో అలాంటి సక్సెస్‌ను సినిమా రంగంలోనూ సాధించాలని కోరుకుంటున్నాను. సాక్షిగారికి ఆల్ ది బెస్ట్. ఈ సినిమానుతెలుగు ప్రేక్షకులకు అందిస్తోన్న త్రిపుర పసుపులేటి, డా.పవన్‌గారు అభినందనలు`` అన్నారు.

## #NaraRohit19 ప్రతినిధి 2



హీరో నారా రోహిత్ కమ్ బ్యాక్ మూవీ కొన్ని రోజుల క్రితం ఆసక్తిని రేకెత్తించే ప్రీ లుక్ పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. ఈరోజు ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. వానర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి ప్రతినిధి 2 అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. దీంతో ఇది ప్రతినిధి సిరీస్ నుండి రెండవ ఫ్రాంచైజీ కానుంది. పొలిటికల్ థ్రిల్లర్ ప్రతినిధి సంచలన విజయం సాధించింది. యూనిక్ కథ, గ్రిప్పింగ్ కథనంతో అందరి ప్రశంసలు అందుకుంది. ప్రతినిధి 2 కోసం మరింత బిగ్ స్పాన్ వున్న కథను ఎంచుకున్నారు. "One man will stand again, against all odds," అనేది సినిమా క్యాప్షన్. ఫస్ట్‌లుక్ పోస్టర్ మైండ్ బ్లోయింగ్ కాన్సెప్ట్, ప్రెజెంటేషన్ తో అందరినీ ఆకట్టుకుంది. నారా రోహిత్ చేయి పైకెత్తి కనిపిస్తున్నారు. అతని జుట్టు నుంచి ముఖం వరకు, ప్రతిదీ వార్తా పత్రికలతో డిజైన్ చేయబడింది. ఫస్ట్ లుక్ సూచించినట్లుగా, ప్రతినిధి 2 సోషల్ ఇష్యూస్ ని డీల్ చేయనుంది. ఫస్ట్ లుక్ సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచింది. పోస్టర్‌లో చూపిన విధంగా ఈ చిత్రం 2024 జనవరి 25న రిపబ్లిక్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.